Published from Eluru
RNI NO:APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

కావలెను

లోకల్ RNI కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఏలూరు,భీమవరం జిల్లాల బ్యూరో ఇంఛార్జ్ లు , ఉంగుటూరు, పోలవరం, దెందులూరు,చింతలపూడి, కైకలూరు, నూజివీడు,ఆచంట,ఉండి, తణుకు, నర్సాపురం, తాడేపల్లి గూడెం, పాలకొల్లు, నియోజకవర్గాలకు నియోజకవర్గ ప్రతినిధులు కావలెను.
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి.
చీఫ్ ఎడిటర్
95021 16677

ఏలూరు ELURU | సంపుటి:01 | సంచిక:203 | ఆదివారం | ఆగష్టు 03, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ
Vol.No.01 | Issue No.203 | Sunday | 03 August 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




# ఆగని రేషన్ బియ్యం దందా!

**కొత్తగా వచ్చానని అంటున్న డీఎస్ఓ**
**ముడుపులు బాగా అందుతున్నా యని అంటున్న ప్రజలు..**
**సివిల్ సప్లై డిటీలు అసలు ఉన్నారో లేరా అన్న అనుమానాలు..**
**అటునూజివీడు నుండి జంగారెడ్డి గూడెం.. చింతలపూడి వరకు..**
**ఇటు తిరువూరు నుండి ఇబ్రహీంపట్నం విజయవాడ వరకు...**

**రామచంద్రుడి దారి రహదారేనట**
**పేదవారి బియ్యాన్ని వదిలే మార్గం లేకపోయే...**
**లింగపాలెం మండలం నాదే అంటున్న తంబి**
**మనల్ని ఎవరు ఏం చేయలేరని అంబరానికి చేరుకున్న సంబరాల రాంబాబు**
**లా అండ్ ఆర్డర్ పోలీస్ ఏం చేస్తున్నట్లు?**
**విజి... లెన్స్ ఉందో లేదో మరి?**

(రామమోహన్ రెడ్డి)

ప్రభుత్వాల ఎన్ని రకాల ప్రయోగాలు చేసి పేదవారికి మేలు చేయాలని చూసిన లోపాలు సవరించనప్పుడు ఆ ప్రయోగాలు బైటికి సఫలీకృతం అయ్యాయని అనుకోవడమే తప్ప అచారణలో లోపభూయిష్టంగా ఉంటుందనేది యాదార్థం. ఇది ఏవరు ఒప్పుకున్న ఒప్పుకొక పోయిన అక్షర సత్యం. గత ప్రభుత్వం ఎండియు వాహనాలు పెట్టి రేషన్ బియ్యాన్ని తరలించి కాకినాడ పోర్టునే మాఫియా కేంద్రం గా తయారు చేసారని ఏడాది కాలం ఎన్నో దాడులు చేశామని చెప్పుకొచ్చి మళ్లీ డీలర్ వ్యవస్థ ద్వారా రేషన్ పంపిణీ మొదలు పెట్టిన రేషన్ మాఫియా ఆగడాలు ఎందుకు ఆగడం లేదనే ప్రశ్న కు అటు ప్రభుత్వం కానీ ఇటు సంబంధిత అధికారుల వద్ద సమాధానం దొరికని పరిస్థితి.గోదావరి జిల్లా నుంచి వచ్చి ఉమ్మడి క్రిష్ణా పశ్చిమగోదావరి జిల్లాలో యథేచ్ఛగా రేషన్ బియ్యాన్ని ఆ ప్రభుత్వం లోను ఇటు ఈ ప్రభుత్వం లోను కొనసాగిస్తున్నట్లుగా అధికారుల వద్ద కచ్చితమైన సమాచారం ఉన్నా ఎందుకు కట్టడి చేవలేక పొతున్నారో అన్నది ఇక్కడ పలురకాల అనుమానాలకు దారి తీస్తున్నాయి ముఖ్యంగా ఏలూరు జిల్లా చింతలపూడి

మిగతా 2లో..

ఖాకీలే కోటా బియ్యం కు కొమ్ము కాస్తున్నారా...?

ఖాకీలే ధర్మాన్ని విస్మరిస్తుంటే..ఇంతకంటే
కానీ కాలం ఇంకేముంటది..
కూటమి ప్రభుత్వం లో కూడా రామచం
ద్రదుదే హవ్వానా..
నాడు లారీలు
కారులు ఢీకొట్టిన
ఘటన మరిచారా..
మాయ మాటలు
చెప్పి ముష్టి దాడులు
చేసిన కూడా ..
రామచంద్రుడి రూపాయలు అంత
రుచిస్తున్నాయా...
ఇదేమి రావణ రాజ్యం కాదుగా...
అడ్డరోడ్డు లో లారీలు పట్టుబడ్డాయని ..
భౌతికదాడికి దిగితే బ్రతికి బైట పడ్డ
ఘటన చోటుచేసుకున్నా...
బోడి గుండోడి కోసం బోలెడు పథకాలు
వేసినా..
పిడీఎస్ కోసం ఎంతవరకయిన
పోతానంటుంటే...
ఇదే తీరుతో తెలంగాణ పోలీసులు
రంగంలోకి దిగగా..
సంబరాల్లో
ఉండాల్సిన
రాంబాబు స్వర్గం
చేరుకున్నా కూడా...
కట్టడి చేయాల్సిన
ఖాఖీలే స్నేహం
చేస్తుంటే...
తిరువూరు తతంగం ఏమిటో తెలిసిన
ట్లేనా...
ఇక ఈ రామచంద్రుడి కి తిరుగులేన
ట్లేనా...
కూటమి ప్రభుత్వం కూడా కోటా బియ్యం
కట్టడి చేయలేదా...
ఎవరీ రామచంద్రుడు...ఎవరా కొమ్ము
కాస్తున్న ఖాఖీలు..

పూర్తి వివరాలు వచ్చే సంచికలో..



పీఎం కిసాన్ నిధుల విడుదల..
అన్నదాతల ఖాతాల్లో
రూ.20,500 కోట్లు జమ
2



# పాతాళంలో దాక్కున్నా వదలం: పాక్‌కు ప్రధాని మోదీ హెచ్చరిక

న్యూఢిల్లీ:భారత్‌పై దాడి చేసే ఉగ్రవాదులు పాతాళ లోకంలో దాక్కున్నా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని ప్రధాని నరేంద్ర మోదీ పాకిస్థాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఉగ్రవాదాన్ని, అన్యాయాన్ని అణచివేసేందుకు అవసరమైతే భారత్ 'కాళభైరవుడి' రూపం దాలుస్తుందని స్పష్టం చేశారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ప్రపంచం భారతదేశ రుద్ర రూపాన్ని చూసిందని ఆయన వ్యాఖ్యానించారు. శనివారం తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో ఏర్పాటు చేసిన భారీ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని గుర్తుచేసుకుంటూ, ఆ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రతీకారం తీర్చుకుంటానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానని తెలిపారు. మహాదేవుని ఆశీస్సులతో 'ఆపరేషన్ సిందూర్' విజయం సాధించిందని, ఈ విజయాన్ని కాశీ విశ్వనాథుని పాదాల చెంత సమర్పిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా విపక్షాలపై ప్రధాని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని దేశంలోని కొందరు జీర్ణించుకోలేకపోతున్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేయడం చూసి కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు కన్నీళ్లు పెట్టుకుంటున్నాయి. మన సైనికుల విజయాన్ని వారు ఓర్వలేకపోతున్నారు" అని ఆరోపించారు. ఉగ్రవాదులను ఏరివేయడానికి ఫలానా రోజు ఎందుకు ఎంచుకున్నారని ప్రశ్నించడం మన సైన్యాన్ని, అమరవీరులను అవమానించడమేనని మోదీ పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌లో 'మేడ్ ఇన్ ఇండియా' ఆయుధాల శక్తిని ప్రపంచం చూసిందని మోదీ అన్నారు. ముఖ్యంగా బ్రహ్మోస్ క్షిపణుల కారణంగా పాకిస్థాన్ నిద్రలేని రాత్రులు గడుపుతోందని తెలిపారు. త్వరలో ఈ క్షిపణులను ఉత్తరప్రదేశ్‌లోనే తయారు చేయనున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో పాకిస్థాన్ మరోసారి దుస్సాహసానికి పాల్పడితే, యూపీలో తయారైన క్షిపణులే ఉగ్ర స్థావరాలకు సమాధానం చెబుతాయని హెచ్చ రించారు. ఇది కొత్త భారత్ అని, మహాదేవుణ్ణి పూజించే ఈ దేశం, అవసరమైనప్పుడు కాళభైరవుడిగా మారడానికి వెనుకాడదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# సూపర్ సిక్స్ - సూపర్ సక్సెస్

## అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల చేసిన సీఎం



**రైతుల ఖాతాలకు తొలివిడతగా రూ.7 వేల చొప్పున జమ**
**46,85,838 మంది రైతులకు**
**రూ.3,175 కోట్ల మేర లబ్ది**
**రైతును రాజు చేయాలన్నదే కూటమి లక్ష్యం**
**టెక్నాలజీ ద్వారా పంటలపై సూచనలు**
**వచ్చే సీజన్‌కు వెలుగొండ ఫేజ్ 1 పూర్తి చేసి**

**ప్రకాశం జిల్లాకు కృష్ణా నీళ్లు**
**రాజకీయ ముసుగేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి**
**ప్రకాశం జిల్లా దర్శిలో పచ్చని పొలాలు, రైతన్నల మధ్య అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,దర్శి:-

రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్ లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి... కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు. రైతుల కళ్లలో ఆనందం చూశాఅన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు.

మిగతా 2లో..

# అణుబాబు పేలుస్తామన్న రాహుల్ గాంధీకి రాజ్‌నాథ్ సింగ్ కౌంటర్



న్యూఢిల్లీ:ఓటర్ల విషయంలో అణుబాంబు పేలుస్తామన్న లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కౌంటర్ ఇచ్చారు. అణుబాంబు ఉందని రాహుల్ గాంధీ చెబుతున్నారని, దానిని వెంటనే పేల్చాలని ఆయన ఎద్దేవా చేశారు. అది పేలే సమయంలో దాని వల్ల తనకు హాని కలగకుండా చూసుకోవాలని సూచించారు. గతంలో భూకంపం అంటూ ఇలాగే హెచ్చరికలు జారీ చేశారని గుర్తు చేశారు. ఆ తర్వాత అది తుస్సుమని పేలిందని వ్యాఖ్యానించారు. రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి ప్రతిపక్ష నేత చేసే వ్యాఖ్యలు సరికాదని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టింది. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ విడుదల చేసింది. ఈ ప్రక్రియను రాహుల్ గాంధీ మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నారు.

# జగన్‌కు కేజీకి, టన్నుకు తేడా తెలియదు

**జగన్‌పై తీవ్రంగా మండిపడిన హోంమంత్రి వంగలపూడి అనిత**
**మామిడి కాయలు తొక్కించిన ఘనత జగన్‌కే దక్కుతుందని విమర్శ**
**రైతుల విషయంలో రాజకీయం చేయవద్దని హితవు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి అనిత తీవ్రంగా విమర్శలు గుప్పించారు. పొగాకు రైతుల వద్దకు వెళ్ళిన జగన్మోహన్ రెడ్డి కేజీకి, టన్నుకు తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆమె దుయ్యబట్టారు. మామిడి రైతుల వద్దకు వెళ్లి మామిడి కాయలు తొక్కించిన ఘనత జగన్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు.శనివారం గజపతి నగరం వ్యవసాయ మార్కెట్ యార్డులో 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' తొలి విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతుల విషయంలో రాజకీయం చేయరాదని హితవు పలికారు. రాజకీ యం చేసేందుకు వైసీపీ నాయకులు వ్యవసాయాన్ని అడ్డుపెట్టుకుంటున్నారని విమర్శిం చారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం రైతు కుటుంబాలకు మేలు చేసే విధంగా కార్య క్రమాలు నిర్వహిస్తుంటే ఉద్దేశపూర్వకంగా అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. ముఖ్య మంత్రి చంద్రబాబుకు వ్యవసాయం అంటే ఎంతో ఇష్టమని, రీసర్వేలో రైతుల ఇబ్బం దులు తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులు సాంకేతికతను వినియోగించుకోవాలని, ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.

## అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి త్వరలో భూమిపూజ: బాలకృష్ణ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఈ నెల 13న బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమిపూజ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు శనివారం పరిశీలించారు.ఆసుపత్రి నిర్మాణ ప్రణాళికలను సీఆర్డీఏ అదనపు కమిషనర్ ప్రవీణ్ బాలకృష్ణకు వివరించారు. మొత్తం 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మిస్తున్నట్లు బాలకృష్ణ వెల్లడించారు. మూడు దశల్లో ఆసుపత్రి నిర్మాణం ఉంటుందని ఆయన తెలిపారు.

ప్రజాభూమి

## మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు

న్యూఢిల్లీ:పనిమనిషిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు విధిస్తూ బెంగళూరు ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం తీర్పు వెలువరించింది. అంతేకాకుండా రూ. 10 లక్షల జరిమానా విధించింది. బాధితురాలికి రూ. 7 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది.ఈ అత్యాచారం కేసులో ఇటీవల విచారణ పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోష్ గజానన హెగ్డె, మాజీ ఎంపీని దోషిగా నిర్ధారించారు. నిన్న దోషిగా తేల్చిన సమయంలో, ఈరోజు శిక్ష ఖరారు చేయడానికి ముందు ప్రజ్వల్ రేవణ్ణ కన్నీటిపర్యంతమయ్యారు. న్యాయస్థానం వెలుపల ఆయన విలపించారు. కేఆర్ నగర్‌కు చెందిన ఓ మహిళ 2024 ఏప్రిల్ 28న హొళెనరసీపుర పోలీస్ స్టేషన్‌లో ప్రజ్వల్ రేవణ్ణ తనపై అత్యాచారం చేశాడంటూ ఫిర్యాదు చేయడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. గన్నిగడ ఫాంహౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. ఆ తరువాత ప్రజ్వల్‌పై మరికొన్ని అత్యాచార కేసులు కూడా నమోదయ్యాయి. ఈ కేసులో నిన్న ప్రజ్వల్‌ను దోషిగా తేల్చిన కోర్టు, నేడు శిక్షను ఖరారు చేసింది.

# సంపాదకీయం

## బీజేపీకి ఆశాకిరణంగా యోగి?



ఇపుడు ఎక్కడ చూసినా యోగీ ఆదిత్యనాథ్ పేరు మారుమోగుతోంది. బీజేపీకి ఆయన ఆశాకిరణంగా కనిపిస్తున్నారు అని అంటు న్నారు. మీడియాకు పెద్దగా రాని యోగి ఇపుడు మీడియాలో తెగ నలుగుతున్నారు. ఇదంతా ఎందుకు ఏమిటి అన్నదే చాలా ఆసక్తిని కలిగిస్తోంది. మోడీ ప్రధానిగా ఉండగానే యోగీ పేరు వారసుడిగా తెర పైకి వస్తోంది. మోడీ చేతిలో ఇంకా నాలుగేళ్ళ పాటు అధికా రం ఉంది. మరి యోగీని జాతీయ రాజకీయాల్లోకి ఎపుడు తీసుకుని వస్తారు అంటే దానికే ఒక ప్రణాళికాబద్ధమైన వ్యూహ రచన సాగు తోంది అని అంటున్నారు. బీజేపీ అధ్యక్ష పీఠాన్ని ఎందరో ఉద్ధం డులు అధిరో హించారు. వాజ్ పేయ్ అద్వానీ, మురళీ మనోహర్ జోషి వంటి వారు పార్టీ సారధ్యాన్ని నిర్వహించారు. ఇపుడు జాతీయ అధ్యక్ష పీఠం అయితే కొత్త నేత కోసం ఎదురుచూస్తోంది. జేపీ నడ్డా కాలపరిమితి ముగిసిపోయింది అయినా ఆయనే కంటి న్యూ అవుతున్నారు. మరి కొత్త సారధిగా ఎవరు వస్తారు అన్న దాని మీద చర్చ అయితే తీవ్రంగానే ఉంది. ఈ నేపధ్యంలో యోగీ పేరు ఈ కీలక పదవి విషయంలో వినిపించడం విశేషం. ఆర్ఎ స్ఎస్ మాతృ సంస్థ. బీజేపీ నేతలు అంతా దాదాపుగా అందులో నుంచి వచ్చిన వారే ఉంటారు. అలాంటి ఆర్ఎస్ఎస్ బీజేపీలకు మధ్య గ్యాప్ ఉందా అంటే జరుగుతున్న పరిణామాలు అలాగే ఉన్నాయని అంటున్నారు.

మరో వైపు చూస్తే ఆర్ఎ స్ఎస్ బీజేపీల మధ్య విభేదాలు అంటూ వస్తున్న వార్తలు అయితే బీజేపీని కలవరపెడుతున్నాయి. ఇక ఆర్ఎస్ఎస్ కి మోడీని దింపేయాలని ఉందని కూడా పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. నిజంగా మోడీకి ఆర్ఎస్ఎస్ కి మధ్య అంత అంతరం ఎందుకు ఏర్పడింది అన్నది మరో చర్చగా ఉంది. ఈ మధ్యనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవంత్ ఒక సంచలన ప్రకటన చేశారు. 75 ఏళ్ళు నిండిన వారు రాజకీయాల నుంచి హుందాగా తప్పుకోవాలని ఆయన అందులో సూచించారు. మోడీకి చూస్తే సెప్టెంబర్ తో 75 ఏళ్ళు పూర్తి అవుతాయి. దాంతో ఆయన మీదనే గురి పెట్టి మరీ ఈ తరహా ప్రకటన చేసి ఉంటారా అన్న చర్చ సాగుతోంది. ఇక 75 ఏళ్ళకు రాజకీయాలకు దూరం అన్న నిబంధన గతంలో బీజేపీలో పెట్టి పెద్ద నాయకులు చాలా మందిని పక్కన పెట్టేశారు. మోడీ వచ్చిన తరువాతనే అది జరిగింది. మరి బీజేపీలో నిబంధనలు అన్నీ అందరికీ సమానంగానే ఉండాలని ఆర్ఎస్ఎస్ అంటోంది అని చెబుతున్నారు. ఇంకో వైపు చూస్తే ఆర్ఎస్ఎస్ కి కేంద్ర మంత్రిగా ఉన్న అమిత్ షాకి కూడా పడటం లేదు అన్న వార్తలు వినవస్తున్నాయి. కేంద్రంలో మోడీ ప్రధానిగా ఉన్నా ప్రభుత్వంలో అసలైన చక్రం తిప్పుతోంది అంతా అమిత్ షాయే అన్నది కూడా ప్రచారంలో ఉంది.

ఇక పార్టీ సైతం అమిత్ షా నియంత్రణలోనే చాలా ఏళ్ళుగా ఉంది ఈ విధంగా అత్యంత శక్తిమంతుడుగా అమిత్ షా కాషాయ దళంలో ఉన్నారు అయితే బీజేపీ సిద్ధాంతాల ప్రకారం చూస్తే వ్యక్తులు ఎపుడూ బలవంతులుగా ఉండరు, వ్యవస్థ మాత్రమే బలంగా ఉంటుంది. దానికి భిన్నంగా బీజేపీ పోకడలు సాగడంతోనే అమిత్ షాతోనూ ఆర్ఎస్ఎస్ కి పడడం లేదని అంటున్నారు. ఢ్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తాకు చాన్స్ వచ్చింది. అది ఎలా అంటే ఆర్ఎస్ఎస్ వల్లనే అని అంటున్నారు. నిజానికి ఈ కీలక పదవి విషయంలో మోడీ అమిత్ షా ఆలోచనలు వేరుగా ఉన్నాయని చెబుతున్నారు బీజేపీలో ఉన్న వారిలో ఒకరిని ఎంపిక చేయాలని మోడీ అమిత్ షా చూస్తే ఆర్ఎస్ఎస్ చక్రం తిప్పి రేఖా గుప్తాకు దక్కేలా చూసింది. అది ఒక ఎపిసోడ్ మోడీ షా వర్సెస్ ఆర్ఎస్ఎస్ గా సాగింది అని అంటున్నారు.బీజేపీ జాతీయ అధ్యక్ష పీఠం మీద ఎవరిని కూర్చోబెట్టాలి అన్న దాని మీద భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.

ఆర్ఎస్ఎస్ అయితే సంఘ్ నుంచి వచ్చిన వారికే ఇవ్వాలని అంటోంది. బీజేపీ పెద్దలైన మోడీ అమిత్ షా మదిలో వేరే పేర్లు ఉన్నాయట. ఒక మహిళను తెచ్చి ఆ పదవిలో కూర్చోబెడితే సంఘ్ ని ఆ విధంగా నియంత్రించగలమని మోడీ షా వ్యూహరచన చేస్తున్నారు అని అంటున్నారు. అయితే ఇపుడు మరో ప్రచారం వెలుగు చూస్తోంది. యూపీ వంటి దేశానికి గుండెకాయ లాంటి పెద్ద స్టేట్ కి సీఎం గా ఉన్న యోగీని తప్పించాలని చాలా కాలంగా మోడీ షాలు చూస్తున్నారు అని ప్రచారంలో ఉంది ఇపుడు ఆయననే ఏకంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడిని చేయడం ద్వారా ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా ప్లాన్ అమలు చేయాలని చూస్తున్నారుట. ఆర్ఎస్ఎస్ వ్యక్తి బీజేపీ జాతీయ అధ్యక్షుడు అన్న సంఘ్ మాట నెగ్గించినట్లు అవుతుంది అలాగే యూపీ సీఎం పదవి నుంచి యోగీని తప్పించినట్లు అవుతుందని ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. మరి ఈ ప్రచారం కనుక నిజమైతే మాత్రం యోగీ యూపీకి టాటా చెప్పేయాల్సిందే అని అంటున్నారు.

# ఆగని రేషన్ బియ్యం దందా!

మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్నదని అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చింతలపూడి నియోజకవర్గ కేంద్రంగా మండలంలోని లింగపాలెం ధర్మాజీగూడెం, సింగగూడెం, మల్లేశ్వరం, కొత్తపల్లి, చిన్నంపేట, రంగాపురం, శంకుచక్రపురం,రాజు పోతేపల్లి, అల్లంచర్ల, కె.ఎస్ రామవరం,పాటు మరికొన్ని గ్రామాల్లో బియ్యం నిల్వ కేంద్రాలను పెట్టుకొని ఆటోలు, మినీ వ్యాన్‌లు, బొలేరో వాహనాల్లో నింపి,చత్తిస్ గడ్ మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు తరలిస్తూ వ్యాపారులు లక్షల్లో అక్ర మార్జన చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.అక్రమ బియ్యం వ్యాపారంపై గతంలో అధికారులు అరకొర కేసులు పెట్టి చేతులు దులుపుకున్నారు, అధికారులుకు ఎందుచేత పట్టిం చుకోవడం లేదనది లోగుట్టు ఆ పెరుమళ్ళకి తెలియాలి రేషన్ బియ్యం అక్రమ దందాపై పోలీసు, రెవెన్యూ, పౌరసరఫరా అధికారులకు తెలిసినా చూసీ చూడనట్లుగా వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేద, మధ్య తరగతి వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రత కార్డులు జారీ చేసి వారికి ఆసరాగా ఉండేందుకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నది. తొలుత రూ.2కిలో బియ్యం పంపిణీ చేసిన ప్రభుత్వం, ఆ తర్వాత కరోనా కష్టకాలం నుంచి రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు పూర్తి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నది. పేదల ఆకలి తీర్చాలనే ఆశయంతో పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. సివిల్ సప్లై శాఖలో అవినీతి అధికారులు వల్లనే రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకోలేకపోతున్నట్లు వినికిడి రేషన్ దందాను అరికట్టడానికి రేషన్ దుకాణాల్లో ఈ పాస్, బయోమెట్రిక్ విధానం అమల్లోకి వచ్చినా ఫలితం లేకుండా పోయింది. దందాను అరికట్టాల్సిన సంబంధిత అధికారులు మొక్కుబడి దాడులు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బియ్యం వ్యాన్‌ను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రేషన్ బియ్యం దందాలో లబ్ధిదారుల నుంచే ప్రాథమికంగా తప్పుడు మార్గం ప్రారంభమవుతుందనే వాదనలు వినిపి స్తున్నాయి. సన్నబియ్యం తినడానికి అలవాటు పడ్డ రేషన్‌కార్డుదారులు తమకు వస్తున్న దొడ్డు బియ్యాన్ని ఇతరులకు విక్రయిస్తున్నారు. దళారులు ప్రతి ఇంటికీ తిరిగి రూ.10కి కొనుగోలు చేసి రూ.27కి వెల్గటూర్, కల్లెడ, మహారాష్ట్రలోని సిరొంచ, తదితర ప్రాంతాలకు రాత్రి పూట రవాణా చేస్తున్నట్లు పట్టుబడిన పట్టుబడుతున్న సంఘటనల ద్వారా తెలుస్తుంది కొన్ని గ్రామాల్లో రేషన్ దుకాణాల ఎదుట లబ్ధిదారుల నుంచి నేరుగా కొనుగోలు చేసి తరలిస్తున్నారంటే ఈ దందా ఎలా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. ప్రతి నెలా రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు బియ్యం ఇవ్వడం ప్రారంభ మైనప్పటి నుంచి దందా మొదలవుతున్నది. సంబంధిత సివిల్ సప్లై, లా అండ్ ఆర్డర్, విజిలెన్స్, రెవెన్యూ అధికారులు ఈ బియ్యం దందాపై నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని చింతలపూడి నియోజకవర్గం వాసులు కోరుతున్నారు

# సూపర్ సిక్స్ - సూపర్ సక్సెస్

మొదటిపేజీ తరువాయి

'రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస, సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరింది. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం-రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి కలుగుతోంది." అని సీఎం తెలిపారు. సందేహాల నివృత్తికి పోర్టల్, టోల్ ఫ్రీ నెంబర్ పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. "అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 కోట్లు ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36 కోట్లు ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. సూపర్ సిక్స్ అమలు సంతోషాన్నిస్తోందిరాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. చాలా సమస్యలు వచ్చాయి. ఎన్ని కష్టాలున్నా, ఇచ్చినమాట నిలబె ట్టుకోవాలని సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం. నేను హామీ ఇచ్చినట్టే పెంచిన రూ. 4000 పింఛను గత ఏడాది ఏప్రిల్ నుంచే ఇచ్చాను. పింఛన్ల కోసం ఏడాదికి 64 లక్షల మందికి రూ. 32,134 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1000 మాత్రమే పెంచింది. భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ ఎగ్గొట్టారు. ఎవరైనా లబ్ధిదారులు రెండు నెలలు పింఛను తీసుకోకపోయినా మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 15వ తేదీ నుంచి ఉచిత బస్సుతల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం.

ఇందుకోసం రూ. 2,700 కోట్లు వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీన్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ లో దేశంలో ఏపీ టాప్ వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు, రైతుల జీవితాలను బాగు చేసేందుకు ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోంది. ఎరువులు, పురుగుమం దుల వినియోగం తగ్గించి ఉన్నంతలో ప్రకృతి సేద్యం వైపు రైతులు వెళ్లాలి. ఈ ఏడాది పొలం పిలుస్తోంది కార్యక్రమం కింద 15,424 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాం. నేను డ్రిప్ ఇరిగేషన్ కింద రైతులకు 90 శాతం సబ్సిడీ ఇస్తే గత ప్రభుత్వం రద్దు చేసింది. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని ఎస్సీ, ఎస్టీలకు 100 శాతానికి, రాయలసీమ-ప్రకాశం జిల్లాలో 90 శాతానికి, కోస్తాలో 70 శాతానికి పెంచాం. గతేడాది 1,17,880 హెక్టార్లకు డ్రిప్ విస్తరించాం. దీని వల్ల 1.11 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. డ్రిప్ ఇరిగేషన్ లో ఏపీనే దేశంలో నెంబర్ వన్ గా ఉంది. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మత్స్య కార సేవలో సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. దీని వల్ల 1,29,178 మత్స్య కార కుటుంబాలు రూ.259 కోట్లు అందించాం. 26 వేల మంది రైతులకు 50 శాతం రాయితీపై రూ.61 కోట్లతో వ్యవసాయ పనిముట్లు ఇచ్చాం. సాగుకోసం 875 కిసాన్ డ్రోన్లు త్వరలో సేవలు అందించనున్నాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో మరో వెయ్యి కిసాన్ డ్రోన్లు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.కూటమిది రైతు ప్రభుత్వంపట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు నీరిచ్చాను. రైతులు ఏ వాతావరణంలో ఏ పంట వేయాలో , నీరు ఎప్పుడు ఇస్తామో ముందే చెబుతాం. దాని ప్రకారం పంట వేయమని కోరుతున్నాను. ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా 20 మిలియన్ కేజీల పొగాకు కొనుగోళ్లు చేపట్టి రైతులు నష్ట పోకుండా చూశాం. ఇందుకోసం రూ.273 కోట్లు మంజూరు చేశాం. మామిడి రైతులకు కేజీకి రూ.4 చొప్పున అదనంగా ఇచ్చాం. మొత్తం 4,29,521 మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోళ్లు పూర్తిచేశాం. 50,922 మంది రైతులకు రూ.172 కోట్లు చెల్లించాం. రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఇది. 2,358 మెట్రిక్ టన్నుల కోకో కొనుగోళ్లకు కేజీకి రూ.50 చొప్పున రూ.12 కోట్లు చెల్లించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టుబాటు ధర కల్పించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టుబాటు ధర కల్పించాం.రూ.8,282 కోట్లతో ఖరీఫ్‌లో 6 లక్షల మంది రైతుల నుంచి 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, రబీలో రూ.4,575 కోట్లతో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2 లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాంసబ్సిడీ విత్తనాల నుంచి గిట్టుబాటు ధర వరకు అండగా నిలిచాం. 2014-2019 మధ్య మా హయాంలోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకువచ్చాం. రూ.15,279 కోట్ల రుణ మాఫీ చేశాం. ఉచితంగా భూసార పరీక్షలు జరిపి 1.33 కోట్ల సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చాం. ఎన్టీఆర్ జలసిరి కింద బోర్లు వేశాం. 6 లక్షల పంట కుంటలు తవ్వించాం. రూ.1,488 కోట్లతో4.99 లక్షల మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందించాం. రైతు రథం పేరుతో 23,500 ట్రాక్టర్లు సబ్సిడీపైన పంపిణీ చేశామని సీఎం తెలిపారు. రిజర్వాయర్లు కళకళ లాడుతున్నాయిముందు చూపుతో అన్ని రిజర్వాయర్లకు నీరు వదలడంతో 700 టీఎంసీలతో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతు న్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, కాటన్ బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, సోమశిలలో సమృద్ధిగా నీరు ఉంది. ఎవరికీ తాగు, సాగు నీటి కొరత లేకుండా నదుల అనుసంధానం చేస్తాం. భూగర్భ జలాల పెంపుపై ప్రజలు కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ. 68 వేల కోట్లు ఖర్చు చేయగా గత ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. గత పాలకులు ఉచిత బీమా పథకాన్ని నాశనం చేస్తే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ మేం దాన్ని పునరుద్ధరించాం. వైసీపీ హయాంలో రూ.1,670 కోట్ల ధాన్యం డబ్బులను రైతులకు ఎగ్గొట్టారు. కూటమి వచ్చాకే ఆ బకాయిలన్నీ చెల్లించాం. గుండ్లకమ్మ గేట్లకు మేం మరమ్మతులు చేసి ప్రాజెక్టును సంరక్షించాం.

వెలిగొండను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వచ్చే సీజన్ కి ఫేజ్ వన్ పూర్తిచేసి కృష్ణా జలాలు వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాకు తీసుకువస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో జాగ్రత్తరాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. 47 ఏళ్ల రాజకీయ జీవితంలో 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. గతంలో ఎన్నడూ చూడని కొత్త రాజకీయాలు చూస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్న ఒక పార్టీ ...అమరావతి ఆడబిడ్డలను వేశ్యలుగా చిత్రీకరించింది. ఆ పార్టీ అధినేత ప్రకాశం జిల్లా పొదిలి వచ్చినప్పుడు ఆడబిడ్డలు క్షమాపణ చెప్పమని కోరగా వారిపై దౌర్జన్యం చేశారు. టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని వైసీపీ నేత నల్లపురెడ్డి పశువులా దూషించాడు. పార్టీ అధినేత ఏం చేశాడు? మందలించకుండా.. మా వాళ్లకు చెప్తే చాలు...ఇళ్ల లోకి పోయి రప్పా రప్పా లేపేస్తారని అంటున్నాడు. బాబాయ్ హత్య విషయంలో నన్నూ ఏమార్చారు. పల్నాడులో వైసీపీ కార్యకర్త ఆయన కారు కిందే పడితే ఎత్తి పొదల్లో పడేశారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం లో మామిడికి ధర లేదని మామిడి పళ్లను ట్రాక్టర్ల కింద తొక్కించి రాజకీయ విన్యాసం చేశాడు. నెల్లూరులో జనం వచ్చినట్టు ఫేక్ వీడియో ప్రదర్శించాడు. జగన్‌ను చూసి బూతులు నేర్చుకోవాలారాజకీయ పార్టీలు ప్రజల కోసం పని చేయాలి. వారి అంతిమ లక్ష్యం అధికారమైనప్పటికీ నైతిక విలువలు, పద్ధతులు, నిబంధనలు, కట్టుబాట్లు తప్పనిసరిగా పాటించాలి. జగన్ ను చూసి రప్పా రప్పా, బూతుల పంచాంగం, గొడ్డలి వేట్లు నేర్చుకోవాలా? పేదల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు నేను పనిచేస్తున్నాను. నేను అభివృద్ధి చేసిన తెలంగాణ ఎలా ఉందో చూశారుగా. అంతకు మిన్నగా ఏపీని 2047 నాటికి దేశంలోనే నెంబర్ వన్ గా తయారు చేస్తానని సీఎం చంద్రబాబు తెలిపారు

## పీఎం కిసాన్ నిధుల విడుదల.. అన్నదాతల ఖాతాల్లో రూ.20,500 కోట్లు జమ

న్యూఢిల్లీ:దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది రైతులకు ప్రధాని నరేంద్ర మోదీ శుభవార్త అందించారు. 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి' పథకంలో భాగంగా 20వ విడత ఆర్థిక సాయాన్ని శనివారం విడుదల చేశారు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని, వారణాసిలో జరిగిన ఓ కార్యక్రమంలో బటన్ నొక్కి నిధులను రైతుల ఖాతాల్లోకి బదిలీ చేశారు. ఈ విడత లో భాగంగా సుమారు 9.7 కోట్ల మంది అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,500 కోట్లు జమ అయ్యాయి. రైతులకు పంట పెట్టుబడి ఖర్చుల భారాన్ని తగ్గించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఏటా రూ.6,000 చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ఈ మొత్తాన్ని మూడు సమాన వాయిదాల్లో, అంటే ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రూ.2,000 చొప్పున నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. తాజా విడుదలతో అన్నదాతలకు వ్యవసాయ పనుల కోసం కీలకమైన పెట్టుబడి సాయం అందినట్లయింది. ఈ పథకం కింద 19వ విడత నిధులను కేంద్ర ప్రభుత్వం ఈ ఏడా ది ఫిబ్రవ రిలో విడుదల చేసింది. ఆ సమ యంలో బీహార్‌లోని భాగల్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో దాదాపు 9.8 కోట్ల మంది రైతుల కు రూ.22 వేల కోట్లకు పైగా సా యాన్ని అందించింది. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 19 విడతల్లో సుమారు 11 కో ట్ల మంది రైతులకు రూ.3.46 లక్షల కోట్ల కు పైగా ఆర్థిక చేయూత లభించినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

## భారత్ ఎకానమీ 'డెడ్' అన్న ట్రంప్.. గట్టిగా బదులిచ్చిన ప్రధాని మోదీ

భారత ఆర్థిక వ్యవస్థ 'చచ్చిపోయింది' (డెడ్ ఎకానమీ) అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర విమర్శలపై ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బదులిచ్చారు. భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోందని, విమర్శలకు గణాంకాలే సమాధానం చెబుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం భారత, అంతర్జాతీయ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ విషయంపై స్పందించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. "భారత్ సాధిస్తున్న వృద్ధి, ప్రగతి ఫలాలు దేశంలోని నిరుపేదలకు, అట్టడుగు వర్గాలకు సైతం అందుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దీనికి నిదర్శనం" అని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ వ్యాఖ్య లకు అంత ర్జాతీయ ఆర్థిక సంస్థల నివేదికలు కూడా బలం చేకూరుస్తున్నాయి. ప్రముఖ సంస్థ మోర్గాన్ స్టాన్లీ 2025లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని అంచనా వేసింది. గతంలో ఘనా వంటి దేశాల్లో పర్యటించినప్పుడు కూడా మోదీ ఇదే విషయాన్ని ప్రస్తావించారు.

# నాటక రంగానికి వన్నెతెచ్చిన బళ్లారి రాఘవ

## జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన గంట్ల

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



సమాజ ఉద్ధరణకు, ప్రజలను చైతన్యవంతం చేసేందుకు నాటక రంగం ద్వారా బళ్లారి రాఘవ ఎంతో కృషి చేశారని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గంట్ల శ్రీనుబాబు అన్నారు. సోమవారం నగరంలోని ఆయన జయంతి వేడుకలు సందర్భంగా చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. న్యాయవాది, నాటక రంగ స్థల నటుడు బళ్లారి రాఘవ అనంతపురం జిల్లా తాడిపత్రి లో నరసింహాచారి, శేషమ్మ దంపతులకు 1880లో ఆగస్టు 2న జన్మించారని, అయినా 14వ ఏటా లోనే మెట్రిక్లెసన్ పూర్తి చేసి బళ్లారి కళాశాలలో ఎఫ్ఏ, మద్రాస్ లోని క్రిస్టియన్స్ కాలేజీలో బిఏ తో పాటు న్యాయ శాస్త్ర విద్యను అభ్యసించారని తెలిపారు. అయినా ఎక్కువగా క్రిమినల్ కేసులు వాదించడంతో బ్రిటిష్ ప్రభుత్వం పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించి రావు బహదూర్ బిరుదునిచ్చిందన్నారు. తన సంపదను సమయాన్ని నాటక రంగ పురోగతి కొరకు వెచ్చించారని తెలిపారు. ఆయన సునందిని, చాంద్ బీబీ, విజయనగర పతనం, భారత యుద్ధం, హరిచంద్ర, రామదాసు, సుభద్ర మొదలైన నాటకాలలో పలు పాత్రలో నటించి అలరించడంతోపాటు నాటక రంగం ద్వారా సమాజ ఉద్రణకు ఎంతో పాటుపడేవారు అని కొనియాడారు.

# స్మార్ట్ మీటర్ల ను బిగిస్తే పోరు తప్పదు వామపక్ష పార్టీల హెచ్చరిక

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




స్మార్ట్ మీటర్ల ను బిగిస్తే పోరు తప్పదని ప్రజా సంఘాలు స్పష్టం చేసాయి. శనివారం బీ.హెచ్.పి.వి వద్ద గల విద్యుత్ ఏ.డి.ఈ కార్యాలయం వద్ద వామ పక్ష పార్టీల ఆధ్వర్యం లో భారీ ధర్నా జరిగింది. ధర్నా నుద్దేశించి సిపిఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ వామ పక్ష పార్టీల రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు ఈ రోజు ధర్నాలు నిర్వహిస్తున్నామని అన్నారు . అదానీ స్మార్ట్ మీటర్ల బిగింపు వల్ల పేద, మధ్య తరగతి వర్గాలపై పెను భారం పడుతుందని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ ల బిగింపు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం గాజువాక డివిజన్ కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలతో ప్రజలు సతమత మవుతుంటే కొత్తగా స్మార్ట్ మీటర్ల ను బిగించడమంటే ప్రజల గొంతు నొక్కడమే నని విమర్శించారు . ఇంకా ఈ కార్యక్రమం లో ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కె. వన జాక్షి , ఏ.ఐ. వై.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అచ్యుత రావు , సీపీఐ నాయకులు పి.దుర్గా రావు, పిల్లా పద్మ,సిపిఎం నాయకులు గొలగాని అప్పా రావు , లోకేష్ , ఐద్వా నాయకురాలు కె.సంతోషం తో పాటు వామ పక్ష పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు

# అన్నదాత సుఖీభవ మొదటి విడత నిధుల విడుదల

## జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



జిల్లాలో పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ పథకాల కింద మొత్తం 18,753 మంది రైతులు లబ్ధిపొందారు. వారిలో 18,100 మందికి పీఎం కిసాన్ వచ్చింది. మిగిలిన 473 మందికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మనస్సుతో అన్నదాత సుఖీభవ అందిస్తోంది.మొత్తం 18,753 మంది రైతన్నలకు అందుతున్న సాయం రూ.12.9065 కోట్లునేరుగా వారిగా ఖాతాల్లో నిధులు జమవిత్తనాలు, ఎరువులు, పెట్టుబడులకు ఉపయోగంపీఎం కిసాన్ తో కలసి ఏడాదికి రూ.20,000అన్నదాత సుఖీభవతో పాటు పొలం బడి ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలు. వీటి ద్వారా పేదరికం పోతుంది 2047లో స్వర్ణాంధ్ర సాధనకు దోహదంఇన్చార్జి మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకి ప్రత్యేక ధన్యవాదాలు

**విశాఖ జిల్లా మరింత పురోగతి సాధనకు దోహదం**

**డిసిసిబి చైర్మన్ కోన తాతారావు**

సుపరిపాలన అందుతోంది. అభివృద్ధి సంక్షేమం చక్కగా అమలవుతున్నాయి.పీఎం కిసాన్ 6,000ం14,000 అన్నదాత కింద కలిపి మొత్తం రూ.20,000 ఏడాదికి అందించటం అభినందనీయం ఆపరేషన్ సిందూర్ ఐక్యతను చాటిచెప్పిందికేంద్రం రూ.6,000 కి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.14,000 కలిపి అందిస్తోందిరాష్ట్రంలో నేడు 3,174 కోట్ల నిధులను తొలి విడతగా రైతుల ఖాతాల్లో జమ చేయటం హర్షణీయం

**లిక్కర్ స్కాం ద్వారా ప్రజల నిధులను కొంతమంది దోచుకున్నారు. వారికి శిక్ష తప్పదు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు.**

గాజువాకలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం నిర్వహించటంఆనందదాయకం ఇచ్చిన ప్రతి హామీనీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది.సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేశాం.అర్బన్ ప్రాంతంలో కూడా వినూత్న రీతిలో ఫలాలను అందించే పంటలను (పెరటి మొక్కల రూపంలో) సాగు చేయాలి.ఉద్యాన పంటలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. పట్టణ వాసులు వినియోగించుకోవాలి.

# సూపర్ సిక్స్ లో మరొక పథకం అమలు రైతులు టిడిపి నేతలు హర్షం

ప్రజాభూమి ముదిగుబ్బ



కూటమి ప్రభుత్వము ఇచ్చిన హామీమేరకు శనివారం సూపర్ సిక్స్ పథకాల్లో బాగమైన అన్నదాత సుకీభవ పథకం అమలైంది. ఒక సంవత్సరానికి రూ.20 వేల పంట పెట్టుబడి సాయం అందజేస్తామని చెప్పిన మేరకు అమలు పరచడంతో ముదిగుబ్బ రైతు సేవ కేంద్రం 4లో రైతులు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం సచివాలయంలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశాన్ని టెలివిజన్ స్క్రీన్ పై వీక్షించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ముదిగుబ్బ మండల టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ పాల్గొని మాట్లాడుతూ.. సీఎం చెప్పినట్లే రైతుల ఖాతాలలోకి మొదటి విడుతలో భాగంగా సుమారు 47 లక్షల మంది రైతులకు రూ. 7 వేల చొప్పున వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సూరి, అన్నమనేని ఆనంద్, విహెచ్ఓ శివకుమార్, పంచాయత్ కార్యదర్శి రవికుమార్, సచివాలయ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొనడం జరిగింది.

# నేటి నుంచి 3 రోజుల పాటు రామకృష్ణ మిషన్ 10వ వార్షికోత్సవ వేడుకలు

ప్రజా భూమి, చంద్రగిరి: (తిరుపతి)

తిరుపతి రామకృష్ణ మిషన్ ఆశ్రమం 10వ వార్షికోత్సవ వేడుకలు ఈనెల మూడవ తేదీ నుంచి మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ కార్యదర్శి స్వామి సుకృతానంద తెలిపారు. ఈనెల 3వ తేదీన భక్తులకు ఆధ్యాత్మిక అంతర్యోగం శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి హృదానందజీ మహరాజ్, స్వామి సుకృతానందజీ మహరాజ్, తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షులు గంగవరం శ్రీదేవి, ఆయుర్వేద కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ, రాణిపేట ల్యాబ్స్ ఎండీ పక్యాల భాస్కర రావు పాల్గొంటారు. రెండవ రోజు 4వ తేదీన మహిళలకు యువజన సమ్మేళనంలో డాక్టర్ వెంగమ్మ, డాక్టర్ రాణి సదాశివ మూర్తి అతిథులుగా విచ్చేస్తారు. మూడవ రోజున 5వ తేదీన పురుషులకు యువజన సమ్మేళనంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఎస్వీ యూనివర్శిటీ నుంచి డాక్టర్ ఎన్ సత్యనారాయణ రాజు పాల్గొంటారని వివరించారు. ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుంచి ఆరాత్రికం, ధ్యానం, భజనలు, శ్రీరామ సంకీర్తన కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు కుటుంబ సభ్యులతో సహా పాల్గొనాలని ఆయన కోరారు.

# దివ్యాంగుడికి వీల్ చైర్ బహుకరణ

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ




విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 48వ డివిజన్, చిట్టి నగర్ కు చెందిన పగిడిపల్లి సునీల్ ( 28 ) కు భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో వీల్ చైర్ ను బహుకరించారు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి బాధితుడి తండ్రి రాము కి అందజేశారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కేంద్ర సామాజిక న్యాయ శాఖ, మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ పథకం ద్వారా వికలాంగులకు ఉపకరణాలను అందజేస్తున్నారు.కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని నిరూపిస్తున్నారు.పశ్చిమలోని వికలాంగులను గుర్తించి వారికి పరికరాలు అందేలా ఎన్డీఏ కూటమి నేతలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.దివ్యాంగుడు సునీల్ తండ్రి పగిడి పల్లి రాము తన కుమారుడు నడవలేని స్థితిలో మంచానికి పరిమితమై ఉన్నాడని వీల్ చైర్ ను అందజేయాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ను కోరగా ఆయన వీల్ చైర్ కోసం ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేశారునడవలేని స్థితిలో ఉన్న తన కుమారుడుకు వీల్ చైర్ అందించడంతో ఆయన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సుజనా చౌదరి కు కృతజ్ఞతలు తెలిపారుకూటమి నేతలు బెవర మురళి, తారిఖ్ అబ్దుల్,గడ్డిపాటి కిరణ్, కొల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - ‘అన్నదాత సుఖీభవ’ కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చి రైతుల ఆదాయాన్ని పెంచాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. గుంతకల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో శనివారం అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం ద్వారా పంట పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ... దేశానికి అన్నం పెడుతున్న రైతన్న కుటుంబం ఎల్లప్పుడు ఆనందంగా ఉండాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం వివిధ రకాల సాయం అందిస్తోందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ వెళుతున్నామన్నారు. సూపర్ సిక్స్ లో ఇప్పటికే నాలుగు హామీలు అమలు చేశామన్నారు. ఆగస్టు 15 నుండి స్త్రీ శక్తి పథకం పేరుతో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం హామీ కూడా అమలు చేస్తామన్నారు. తొలి ఏడాదిలోని అనేక సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఒక్కో రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20వేల పెట్టుబడి సాయం ప్రారంభిస్తున్న ఈరోజు రైతులకు ఎంతో శుభదినం అన్నారు. కేంద్రం ఇస్తున్న ఆర్థిక సహాయంతో కలుపుకొని మూడు విడతలుగా ఈ సాయం విడుదల చేయడం జరుగుతుందన్నారు. గుంతకల్లు నియోజకవర్గ పరిధిలోని గుత్తి, గుంతకల్లు, పామిడి మండలాలకు చెందిన 27,620 రైతు కుటుంబాలకు రూ.19 కోట్ల 26 లక్షల 40, వేలు తొలి దశలో మంజూరు అయిందన్నారు. పెట్టుబడి సాయంతో పాటు పంటల బీమా అమలు చేస్తుండటం రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. వీటితో పాటు రైతులకు అనేక విధాలుగా ప్రభుత్వం సహాయ, సహకారం అందిస్తుందన్నారు. బహిరంగ మార్కెట్ లో గిట్టుబాటు ధర లభించనప్పుడు రైతు పంట ఉత్పత్తులను ఎం ఎస్ పి పై కొనుగోలు చేయడం, జొన్నలు కందులు, వేరుశనగ తదితర విత్తనాల పంపిణీ, సబ్సిడీపై రైతులకు అవసరమైన అధునాతన వ్యవసాయ పరికరాలు, కిసాన్ డ్రోన్లు, ట్రాక్టర్లు, డ్రిప్ స్ప్రింక్లర్స్ పరికరాలు విరివిగా ఇస్తున్నామన్నారు. రైతులకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులు, చంద్రబాబు పాలన సామర్థ్యం, పవన్ కళ్యాణ్ సహకారం, యువ నాయకుడు లోకేష్ బాబు అపార మేధస్సుతో రాష్ట్రం పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిందన్నారు. వీరందరి తెలివితేటలు, కష్టంతో మనమంతా హాయిగా, ఆనందంగా బతకడానికి అవకాశం వచ్చిందన్నారు.అప్పుల ఊబిలో పూర్తిగా కూరుకుపోయిన రాష్ట్రంలో కనీసం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారన్నారు. ఇలాంటి సంక్లిష్ట ఆర్థిక పరిస్థితుల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు ఎలా చేయాలన్న సంకోచం కాస్త ఉండేదన్నారు. అయితే చంద్రబాబుకున్న అనుభవం, పాలనా సామర్థ్యంతో రాష్ట్రాన్ని ప్రగతి పథం వైపు తీసుకెళుతున్నారన్నారు. అన్ని వర్గాల ఆదరాభిమానాలు, ఆశీస్సులు కూటమి ప్రభుత్వానికి ఉండాలని ఆకాంక్షించారు.

# దృఢ సంకల్పానికి మరో పేరు మోహన్ బాబు విశ్వవిద్యాలయం

## ఘనంగా మోహన్ బాబు విశ్వవిద్యాలయం రెండవ కాన్వకేషన్ డే ..!


ప్రజాభూమి, చంద్రగిరి:



ధృడ సంకల్పానికి, పట్టుదలకు మానవ సేవకు మరో పేరు మోహన బాబు విశ్వవిద్యాలయం అని రాజ్యసభ సభ్యులు ప్రఫుల్ పటేల్ అన్నారు.చంద్రగిరి మండలం ఏ రంగంపేట సమీపంలోని సాయినాథ్ నగర్ లో ఉన్న మోహన్ బాబు విశ్వవిద్యాలయం 2వ కాన్వకేషన్ డే, శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాల 14 వ గ్రాడ్యుయేషన్ డేను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ప్రఫుల్ పటేల్ పాల్గొన్నారు. మరో ముఖ్య అతిథిగా ప్రముఖ రచయిత హిందీ అకాడమీ చైర్మన్ ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ మాజీ రాజ్యసభ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ హాజరయ్యారు.అతిథులకు యంబియు ఛాన్సలర్ డాక్టర్ మోహన్ బాబు, ప్రో ఛాన్సలర్ మంచు విష్ణు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగరాజ రామారావు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి,రిజిస్ట్రార డాక్టర్ సారధి ఘనంగా స్వాగతం పలికారు. ఎన్సిసి విద్యార్థులు బ్యాండ్ మేళంతో అతిథులను సభా వేదిక వద్దకు తీసుకుని వెళ్లారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రఫుల్ పటేల్ మాట్లాడుతూ మోహన్ బాబు విలక్షణమైన సినీ నటుడే కాక ఓ గొప్ప విద్యాసంస్థల అధినేతగా పేరు గడిచారని చెప్పారు. మంచు విష్ణు కు సరి అయిన పోటీ దారు మంచు మోహన్ బాబు అని చెప్పి అందరిని నవ్వించారు.విద్యను వ్యాపార ధ్వనిలో కాక సేవాభావంతో పేద విద్యార్థులకు కూడా చదువుకునే అవకాశం కల్పించడం మోహన బాబు విశ్వవిద్యాలయం ప్రత్యేకతగా చెప్పవచ్చన్నారు. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయంగా మోహన్ బాబు విశ్వవిద్యాలయం పేరు సంపాదించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. మోహన్ బాబు మాట్లాడుతూ అందరి సహకారంతో పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయం స్థాయి వరకు రూపాంతరం చెందిందని తెలిపారు. మోహన్ బాబు విశ్వవిద్యాలయం ద్వారా ప్రముఖులైన ఇద్దరికీ గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేయటం ఎంతో గర్వంగా ఉందన్నారు. ప్రో ఛాన్సర్ మంచు విష్ణు మాట్లాడుతూ చదువును ఒక మహా యజ్ఞం గా భావించి మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో పేద విద్యార్థులతో పాటు అన్ని వర్గాల వారికి విద్యను అందిస్తున్నట్లు వివరించారు.ప్రముఖ సంగీత విద్వాంసుడు ఆనందన్ శివమణికి, విశిష్ట రాజకీయ నాయకుడు, ప్రముఖ పాత్రికేయుడు మహారాష్ట్రకు చెందిన లోక్ మత్ పత్రిక అధ్యక్షుడు విజయ్ జవహర్ దార్ధాలకు మోహన్ బాబు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ల ను అందించింది.యంబియు ద్వారా 866 మంది విద్యార్థులు, శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగు కాలేజి నుండి1698 మంది విద్యార్థులు గ్రాడ్యుయేషన్ పట్టాలను అతిథుల చేతుల మీదుగా అందజేశారు.ఇంత పెద్ద మొత్తంలో విద్యార్థులు పట్టాలు అందుకొని బాహ్య ప్రపంచంలోకి వెళుతుండటం ఎంతో ప్రశంశనీయమని అతిథులు కొనియాడారు

# పండుగ వాతావరణం లో అన్నదాత సుఖీభవ కార్యక్రమం

ప్రజా భూమి రామచంద్రాపురం



రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కష్టపడుతున్నాడని రామచంద్రాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి అన్నారు. అన్నదాత సుఖీభవ , పి యం కిసాన్ కింద మండలంలో 2,95 కోట్ల మెగా చెక్కు ను రైతులకు అందించారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం గంగిరెడ్డిపల్లి రైతు సేవా కేంద్రం దగ్గర అన్నదాత సుఖీభవ, పి యం కిసాన్ కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మండలానికి 4307 మంది రైతులకు విడుదల చేసిన 2,95 కోట్ల నిధుల మెగా చెక్కను రైతులకు అందించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కొరకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది తెలుగుదేశం ప్రభుత్వం అని చెప్పారు. గత ప్రభుత్వంలో వరి ధాన్యం కొనుగోలు బకాయిలు ఉన్న 1400 కోట్లను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు చెల్లించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సింగల్ విండో చైర్మన్ చేకూరు జనార్ధన్ చౌదరి, నాయకులు కేశవ నాయుడు నరసింహారెడ్డి,జెడి జగన్,చినబాబు, మునిరామిరెడ్డి , రావిళ్ళ గిరిబాబు, చిరంజీవి, మండల వ్యవసాయ అధికారి మమత, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవాలయంలో శ్రావణమాస సందడి



ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవాలయంలో శ్రావణమాసం రెండో శనివారం సందడి నెలకొంది. దేవాలయం భక్తుల తాకిడితో కిటకిటలాడింది. శ్రావణమాసం రెండవ శనివారాన్ని పురస్కరించుకొని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండే కాకుండా కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు. వేకువ జాము నుండే ఆలయ ప్రాంగణం “గోవింద నామ స్మరణతో” మారుమోగింది. మహిళలు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు.

ఆలయ నిర్వాహకులు తలారి రామ్ చరణ్ తేజ ఆధ్వర్యంలో దేవాలయ కమిటీ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శీఘ్ర దర్శనం, ప్రసాద వితరణ కౌంటర్లు ఏర్పాటు చేశారు. అర్చకులు కేశవ మాట్లాడుతూ శ్రావణ మాసంలో శ్రీ లక్ష్మీ నారాయణులను పూజిస్తే సర్వపాపాలు తొలగి, సుఖ సంతోషాలు లభిస్తాయన్నారు. ఈ మాసంలో ఉపవాసాలు, వ్రతాలు ఆచరించడం శుభప్రదమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మురారి శంకరయ్య శివరత్న మురళి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులను అలరించిన భజన గీతాలు:

తాడిపత్రి మండలం, యర్రగుంటపల్లి గ్రామానికి చెందిన 30 మందితో కూడిన భజన బృందం శ్రావణమాసం రెండవ శనివారం ఆలయంలో ఆలపించిన భజన గీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ గీతాలు విన్న భక్తులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. స్వామివారి సన్నిధిలో రాత్రంతా భక్తి గీతాలతో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే కణేకల్ మండల పరిధిలోని పెనకచర్ల నుండి వచ్చిన భజన బృందం కూడా శ్రీ స్వామివారి సన్నిధిలో భక్తి గేయాలు ఆలపించారు. అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు ఆలయ నిర్వాహకులు తలారి రామ్ చరణ్ తేజ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాకేష్ స్వామి, శివరత్నమ్మ మురళి, శశిధర్ సుధాకర్, మురళి,శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు

## అన్నదాతల కుటుంబాల్లో ఆనందం.. ఎన్డీఏ ప్రభుత్వాల లక్ష్యం..

**"అన్నదాత సుఖీభవ -పిఎం కిసాన్" పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం..**

**ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల ప్రతి హామీని నెరవేర్చుతున్న ఎన్డీఏ ప్రభుత్వాలు.**

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



అన్నదాతల కుటుంబాల్లో ఆనందం నింపడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్రాల్లోని ఎన్డీఏ ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందని, దీనికి "అన్నదాత సుఖీభవ" పథకం అమలు చేయడమే నిదర్శనమని ఎంపీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు "అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం" కింద ప్రతి ఏటా రూ.20 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఎంపీ మహేష్ కుమార్ వెల్లడించారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ఇచ్చిన దానికంటే అదనంగా రూ.6,500 లబ్ధి రైతులకు చేకూరుతుందని ఎంపీ పేర్కొన్నారు.రాష్ట్రంలోని రూ.48.86 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,174.43 కోట్లు జమ చేయగా, ఏలూరు జిల్లా వ్యాప్తంగా 1,60,968 మంది రైతులకు రూ.107.08 కోట్ల లబ్ధిచేకూరుతుందని ఎంపీ స్పష్టం చేశారు.మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000... కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఈరోజు మొదటి విడతగా 7 వేలు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని ఎంపీ తెలిపారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున పథకాలు అమలు చేయడమే కాకుండా, బడ్జెట్ లోనూ వ్యవసాయ రంగానికి నిధుల కేటాయింపు పెంచారని ఎంపీ స్పష్టం చేశారు.

## ఆడమిల్లి వద్ద డైవర్షన్ పనులు పరిశీల చేస్తున్న శాసనసభ్యులు రోషన్ కుమార్

ప్రజాభూమి, కామవరపుకోట



ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఏలూరు-జంగారెడ్డిగూడెం మధ్య అడమిల్లి వద్ద కూలిపోయిన వంతెన డైవర్షన్ పనులు పరిశీలిస్తున్న చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పరిశీలన చేశారు. ఈ కలవటికి 18 లక్షలు మంజూరు చేసామని చెప్పారు. జంగారెడ్డిగూడెం నుండి ఏలూరు విజయవాడ వెళ్లి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా తక్షణ చర్యలు చేపట్టినట్లు చెప్పారు.యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి బుధవారం నాటికీ వంతెన డైవర్షన్ పనులు పూర్తి చేసి వినియోగంలోనికి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. తడికలపూడి నుండి జంగారెడ్డిగూడెం వరకు కూడా రోడ్డు పనులు పూర్తి చేసామని అని చెప్పారు. దేవరపల్లి నుండి ప్యాచ్ వర్క్ చేసుకుంటూ వస్తున్నారని చెప్పారు. ఈయన వెంట మండల టిడిపి అధ్యక్షుడు హరిబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

### అన్నదాత సుఖీభవ పథక పరిశీలకుడు బొరగం శ్రీనివాసులు.

ప్రజా భూమి, బుట్టాయగూడెం.



రైతు సంక్షేమానికే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ట్రై కార్ చైర్మన్, నియోజకవర్గం అన్నదాత సుఖీభవ పథక పరిశీలకుడు బొరగం శ్రీనివాసులు అన్నారు. మండలం లోని కోట రామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో శనివారం పీఎం కిసాన్ పథకం – అన్నదాత సుఖీభవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొరగం శ్రీనివాసులు, పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని, ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000ల ఆర్థిక సాయం అందిస్తామని ఇచ్చిన హామీ నెరవేరుస్తున్నట్లు చెప్పారు. దానిలో భాగంగానే 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం కింద 46,85,838 మంది రైతుల ఖాతాల్లో మొదటి విడతగా రూ.3,174.43 కోట్లు జమ కానున్నాయని తెలిపారు. ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని, రైతులు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ బళ్లారి రాఘవ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన పోలీసు యంత్రాంగం

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



శనివారం నాడు తెలుగు నాటకరంగ పితామహుడు, గొప్ప న్యాయవాది మరియు నిస్వార్థ కళా సేవకుడు బళ్లారి రాఘవ జయంతి ని పురస్కరించుకొని, ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాలపై జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్. సూర్య చంద్రరావు బళ్లారి రాఘవ చిత్రపటానికి పుష్ప మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ బళ్లారి రాఘవ 1880, ఆగస్టు 2న అనంతపురం జిల్లా తాడిపత్రిలో జన్మించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం లేని కాలంలో నాటకరంగం ద్వారా సామాజిక మార్పులకు దోహదపడిన మహోన్నత వ్యక్తి. న్యాయవాదిగా వ్యాపకంగా ఉండి కూడా, కళా రంగ అభివృద్ధి కోసం తన సంపదను, సమయాన్ని వెచ్చించారు. ఆయన చేసిన సేవలు నేటితరం యువతకు ఆదర్శంగా నిలుస్తాయి అని పేర్కొన్నారు. బళ్లారి రాఘవ గారి సేవలను స్మరించుకుంటూ, వారికి నివాళులు అర్పించిన పోలీసులు, కళా, సాంస్కృతిక వారసత్వాన్ని కొత్త తరం తెలుసుకోవాలనే సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్, ఆర్ఐ పవన్ కుమార్, ఆర్.ఎస్.ఐ భాస్కర్ రావు, డీసీఆర్బీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలనకు చేరువ లో కూటమి ప్రభుత్వం

### రైతులకు పెట్టుబడి సాయం అన్నదాత సుఖీభవ.


ప్రజా భూమి, వేలేరుపాడు



రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలల్లో మరొక హామీ అన్నదాత సుఖీభవ పథకాన్ని శనివారం మేడేపల్లిలో ప్రారంభించడం జరిగింది. దీనిలో భాగంగా పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని మేడేపల్లి సచివాలయం ఆర్ బి కే కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రైతులు ,కూటమి నాయకులు పాల్గొని ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతుల పక్షాన పోరాడి ఆనాడు రైతుల కష్టాలను ముఖ్యమంత్రి స్వయంగా చూసి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో, పెట్టుబడి సాయం కింద 20 వేల రూపాయలు ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆ హామీ మేరకు రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో, మొదటి విడతగా అర్హులైనటువంటి రైతులకు 7 వేల రూపాయలను వారి ఖాతాలో జమ చేయడం జరిగింది. మండలంలో మొత్తం 402 మంది రైతులకు లబ్ధి చేకూరిందని రైతుల భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతో రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, ఈ కార్యక్రమాన్ని చేపట్టారని టిడిపి మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ అన్నారు.అదేవిధంగా గతేడాది పెద్దవాగు ప్రాజెక్టుకు గండిపడటంతో భారీగా వరద వచ్చి కొందరి రైతుల పొలాలలో ఇసుక మ్యాటలు వేయడంతో, ఆ రైతుల పూర్తిగా నష్టపోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో 316 మంది రైతుల కూడా లబ్ధి చేకూరింది అని వారన్నారు. ఈ కార్యక్రమంలోబిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఓలేటి అనిల్, నాయకులు శాఖమూరి సంజీవులు, నూపా శ్రీరాములు, కరటూరి రాధాకృష్ణ, చాపర్ల శ్రీను, కోటిపల్లి ముత్యాలరావు, కుంజా విజయ్, సరీయం రాజులు, కట్టే లక్ష్మయ్య, పదం రమేష్, రైతులు పాల్గొన్నారు.

## ఆంధ్రుల ఆకాంక్షలకు అద్దం పట్టేలా సుస్థిర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం పయనిస్తుంది : ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిది



ఐదుకోట్ల మంది ఆంధ్రుల ఆకాంక్షలకు అద్దంపట్టేలా సుస్థిరాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం పయనిస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి చెప్పారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తోందన్నారు. దీనిలో భాగంగానే దేశానికి వెన్నెముకగా ఉన్న అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని స్పష్టంచేశారు. అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకం మొదటి విడత అమలులో భాగంగా ఏలూరులోని చొదిమెళ్ళలో శనివారం రైతులతో నిర్వహించిన సభ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సాంప్రదాయ దుస్తులతో హాజరైన ఏలూరు ఎమ్మెల్యే బడేటి,,, ఎడ్లబండిపై సభాప్రాంగణానికి చేరుకున్నారు. తొలుత అడుగడుగునా పూలవర్షంతో స్థానిక నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే చంటికి అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 998 మంది లబ్దిదారులైన రైతులకు అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకంలో భాగంగా తొలి ఏడాదిలో మొదటి విడత పెట్టుబడిసాయంగా విడుదలైన 69లక్షల 86వేల రూపాయల విలువైన నమూనా చెక్కును ఎమ్మెల్యే చంటి రైతులకు అందించారు. అలాగే పలువురు కౌలు రైతులకు కౌలు కార్డులను అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రైతులనుద్దేశించి ప్రసంగించిన ఎమ్మెల్యే బడేటి చంటి,,, రైతే దేశానికి రాజు అని అభివర్ణించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. గతంలో సంక్షేమాలు అమలు చేయలేక చేతులెత్తేసిన వైసిపి నాయకులు,,, ఇప్పుడు అభూత కల్పనలతో, కొత్తనాటకాలతో, అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన మాటకు కట్టుబడిన కూటమి ప్రభుత్వాధినేతలు దృఢ సంకల్పంతో సంక్షేమ పథకాలు అమలు చేస్తోంటే వైసిపి నాయకుల నోళ్ళు మూతపడుతున్నాయని దుయ్యబట్టారు. అలాగే రైతులకు అందుబాటులో ఉండేలా చొదిమెళ్ళలో స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని స్థానిక రైతులు, ప్రజల కరతాళధ్వనుల మధ్య ఎమ్మెల్యే చంటి ప్రకటించారు. ఏపిఎస్ ఆర్టీసి విజయవాడ జోన్ – ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ న్యాయం చేసే దిశగా కూటమి ప్రభుత్వం పయనిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎస్. సి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్ధసారధి, ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, ఏలూరు అర్బన్ తహశీల్దార్ కుంచె గాయత్రి, శనివారపు పేట కో – ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ కోనేరు వంశీకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి నాగరాజు,27వ డివిజన్ ఇన్ఛార్జ్ యడ్లపల్లి శివ, డివిజన్ జనసేన ఇన్ఛార్జ్ బెజవాడ నాగభూషణం ,డివిజన్ కో ఇంచార్జ్ బోడెం వెంకటరావు, కో క్లస్టర్ ఇంచార్జ్ ఆరేపల్లి తిరుపతిరావు, ఏలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రైతు సంఘం అధ్యక్షులు చల్లారి శ్రీనివాస్ మరియు నీటి సంఘాల అధ్యక్ష కార్యదర్శులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాలు రైతుల భవిష్యత్తుకు బంగారు బాటలు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం .



పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాలు రైతుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని పోలవరం శాసనసభ్యుడుచిర్రి బాలరాజు అన్నారు.మండలంలోని కె.ఆర్.పురం, ఐటీడీఏ కార్యాలయంలో శనివారం అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రంలోని అన్నదాతలకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వానికి రైతు సంక్షేమంపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.పోలవరం నియోజకవర్గంలోని 34,037 మంది రైతులకు, పీఎం కిసాన్ పథకం 20వ విడతలో భాగంగా, అన్నదాత సుఖీభవ తొలి విడత ద్వారా మొత్తం రూ.22.77 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం ఎంతో సంతృప్తికరమైన విషయం అన్నారు.రైతు సంక్షేమాన్ని ప్రభుత్వ ప్రథమ లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రభుత్వ సహాయం రైతుల భవిష్యత్తుకు బలమైన బాటలు వేస్తోందని అన్నారు.రైతుల సంక్షేమానికి అనేకమంది నాయకులు మాటలకే పరిమితమవుతుంటే, ఈ ప్రభుత్వం మాటలకు కట్టుబడి, చేతల్లో మార్పు చూపుతోందన్నారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా పంటల సాగుకు, ఎరువులు, విత్తనాలు, సాగునీరు, నూతన సాంకేతికత వంటి అంశాల్లో ప్రభుత్వం విస్తృతంగా సహకరిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఆర్థిక సహాయాన్ని అందుకున్న రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఈ సహాయం తమ జీవన విధానాన్ని మెరుగుపరచడంలో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులతో పాటు, మండల స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు, కూటమి నాయకులు ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### సిపిఎం పార్టీ బుట్టాయిగూడెం మండల కమిటీ డిమాండు

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ... పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పై అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నాయని, వాటిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఒక సంవత్సరం కాలంలోనే 100 కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని,అధికార పార్టీ కూటమి నాయకులు మాట్లాడుతున్న వీడియో బయటికి రావటం ఒక సంచలమైన విషయం గాను ఉంది. ఇంత పెద్ద ఎత్తున పోలవరం నియోజకవర్గంలో అవినీతి జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందని అన్నారు, దీనిపై వెంటనే ఎంక్వైరీ పెట్టాలని చిర్రి బాలరాజు మీద చర్యలు తీసుకోవాలని వారు **కోరారు, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు,**

**పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు బాలరాజు పై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ రవి**

చిర్రి బాలరాజు పై వస్తున్న అవినీతి ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఆయనపై గతంలో కూడా అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయని, అందులో వాస్తవాలు ఏంటి అన్నది పరిశీలించలేదని అన్నారు.కూటమి ప్రధాన నాయకత్వం లో ఉన్న కరాటం రాంబాబు మరొక కూటమి నాయకులు దేవినేని ఉమ ఫోను సంభాషణను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు 100 కోట్లు అవినీతి ఒక్క సంవత్సర కాలంలోఅని మాట్లాడుకున్న విషయం పై, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విచారణ చేపట్టాలని, దీనిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి నిజానిజాలను బయటికి తీయాలని వారన్నారు,పోలవరం నియోజకవర్గంలోని ఆర్ అండ్ ఆర్. ఇసుక, భూములపై పెద్ద అవినీతి జరిగిందని, గతం లో ఆరోపణలొచ్చినయని, దానిమీద వార్తలు రాసిన విలేకరులపై దాడులు చేయించారని, కేసులు పెడతామని బెదిరింపులకు గురి చేశారని అన్నారు. నేనే పెద్ద గుండనని, నాకు పెద్ద బ్యాచ్ ఉందని, విలేకరులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇటీవల కాలంలో అనేక మందిని తన కార్యాలను తీసుకొని వచ్చి నిర్బంధించిన వార్తలు కూడా వైరల్ అయ్యాయని వాటి పైన కూడా ఇంక్వైరీ చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ నాయకులు మాట్లాడుకోవడం దోపిడీకి కేసు స్టడీగా ఉందని చూస్తుంటే ఏజెన్సీ ప్రాంతంలో ఎంత అవినీతి నాట్యం చేస్తుందో అర్థమవుతుంది.ఇంత పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది అని ప్రశ్నించారు,దీనిపై సమగ్ర విచారణ చేపట్టి నిజాలు వెలుగు తీయాలని వారు కోరారు.

## అన్నదాత సుఖీభవ పథకంలో జిల్లాలో 1,60,968 రైతులకు రూ. 107.08 కోట్లు అందించాం

**వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం**

**సాగులో యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాము**

**కామవరపుకోటలో పండుగ వాతావరణంలో జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

ప్రజాభూమి కామవరపుకోట ప్రతినిధి.





అన్నదాతా సుఖీభవ పథకంలో ఏలూరు జిల్లాలోని 1,60,968 రైతులకు రూ. 107. 08 కోట్ల రూపాయలు అందించామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. కామవరపుకోటలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శనివారం రైతులతో పండగ లాంటి వాతావరణంలో జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ తో కలిసి పాల్గొని, రైతులకు అన్నదాతా సుఖీభవ పథకంలో రూపక చెక్కును అందజేశారు.ముందుగా కార్యక్రమాన్ని కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ జ్యోతిని వెలిగించి కార్యకమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతీ రైతుని జిల్లాలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో గుర్తించి వారి ఖాతాలలో 7 వేల రూపాయలు చొప్పున అందించడం జరిగిందన్నారు. జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. . చింతలపూడి నియోజకవర్గంలో 8 మంది రైతులకు డ్రోన్లు అందించామని, అర్హత, ఆసక్తి కలిగిన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే డ్రోన్లు అందిస్తామన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని, సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. అర్హత కలిగిన కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు జారీచేసి సాగుకు రుణాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో కోకో రైతుల సమస్యలు పరిష్కరించామనారు చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ రైతాంగ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపథంలో ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలకన్నా అధికంగా చింతలపూడి నియోజకవర్గంలో అన్నదాతా సుఖీభవ పథకం కింద 36 వేల 818 మంది రైతులకు 24. 55 కోట్ల రూపాయలు అందించడం జరిగిందన్నారు. ఆధార్ సీడింగ్ లేకపోవడం వంటి కారణాలతో అర్హత ఉండి అన్నదాతా సుఖీభవ మంజూరు కానీ రైతులు 155251 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చన్నారు. అన్నదాతా సుఖీభవ పథకంలో సంవత్సరానికి 20 వేల రూపాయలను మూడు విడతలుగా అందించడం జరుగుతుందని, దీనిలో 14 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, 6 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. సూపర్ సిక్స్ కార్యక్రమంలో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తునరు.కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఇంచార్జ్ ఆర్డీఓ దేవకీదేవి, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి సుధీర్ బాబు, స్థానిక నాయకులు ముత్తారెడ్డి , రైతు నాయకులు మారుమూడి మల్లిఖార్జునరావు, నంబూరి రాజా, రామలింగేశ్వరరావు, కంఠమని శ్రీనివాసరావు, సాయి కృష్ణ,ఎంపిపిలు, జెడ్పిటిసి లు, ఎంపిటిసిలు, సర్పంచి లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారణాసి లో పి ఎం కిసాన్ కార్యక్రమాన్ని వారణాసి ప్రారంభించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్న కార్యక్రమం, ప్రకాశం జిల్లా దర్శి మండలంలో అన్నదాతా సుఖీభవ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంతి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్న కార్యక్రమాల లైవ్ ప్రోగ్రాం లను ముఖ్యఅథిదులు, రైతులు తిలకించారు.అనంతరం సభ ఆవరణలో ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఆహార ధాన్యాలు, కూరగాయల ప్రదర్శనలు, వ్యవసాయ శాఖ ఏర్పాటుచేసిన సాంప్రదాయ వ్యవసాయ స్టాల్స్ ను కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పరిశీలించారు.

# బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంచిన వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం పిఠాపురం మండలం మంగితుర్తి గ్రామంలో డి టు డి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించి, సూపర్ సిక్స్ పథకాలు కోసం అడిగి, ప్రజలను తమ సమస్యలను అడిగి తెలుసుకుని మై టిడిపి లాగిన్ ద్వారా అప్లోడ్ చేసి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ న వర్మ అదే విధంగా పిఠాపురం మండలం పి.తిమ్మాపురం గ్రామానికి చెందినా యడ్ల పైడియ్య 71,882 మరియు యడ్ల లక్ష్మనుడు అను వారికీ 2,91,509 రూ.ల చెక్కులను గ్రామంలో నాయకుల సమక్ష్యంలో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ సకుమళ్ళ గంగాధర్ రావు, రాష్ట్ర వెలమ కమిటి డైరెక్టర్ బర్ల అప్పారావు, కసిరెడ్డి సుబ్రహ్మణ్యం, కుంచె వెంకటరావు, మరియు బర్ల అప్పన్న తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏలేశ్వరం మండల మొబైల్ షాప్ యూనియన్ సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మొబైల్ షాప్ యూనియన్ ప్రతి నెల లాగున యూనియన్ మీటింగ్ శనివారం స్థానిక సాయిబాబా మెట్ట వద్ద వైఆర్సి గెస్ట్ హౌస్ నందు యూనియన్ అధ్యక్షుడు పని అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సభ్యుల యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని వాటి సమస్యలను పరిష్కరించాలని సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా చుట్టుపక్కల ఉన్న అన్ని మొబైల్ షాప్స్ యూనియన్ రూల్స్ పాటించాలని యూనియన్ రేట్లు నిలబెట్టాలని అందుకుగాను నియమ నిబంధనలను తెలియజేస్తూ ప్రతినెల యూనియన్ మీటింగ్ జరుపబడుతుందని పని వివరించారు. ఇందులో ముఖ్యంగా ఏలేశ్వరం మండలంలో ఉన్న అన్ని మొబైల్ షాప్స్ యూనియన్ రూల్స్ అన్నీ పాటించాలని వారికి ఏమైనా సమస్య వస్తే యూనియన్ మీటింగ్ జరిగినప్పుడు వాళ్ళ యొక్క సమస్య తెలియపరిస్తే యూనియన్ సభ్యులు ఆ సమస్యకు పరిష్కారం తీసుకొచ్చి ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రణాళికను కట్టుదిడ్డంగా అనుసరించి ఈ మొబైల్ షాప్ యూనియన్ ని స్టేట్ లెవెల్ వరకు ఒకటే మాటగా ఉండేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు ఇందులో ముఖ్యంగా ప్రెసిడెంట్ ఫణి , సెక్రెటరీ శివ, రాము, మెసెంజర్ అంజి ఇంకా యూనియన్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా స్వాజ్ పింఛన్లు పంపిణీ లో పాల్గొన్న ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం జగ్గయ్య చెరువులో కొత్తగా మంజూరైన 11మంది లబ్యదారులకు కొత్త పింఛన్లు ఎమ్మెల్సీ నాగబాబు చేతుల మీదుగా అందించారు.పిఠాపురం టౌన్ రైల్వే స్టేషన్ లో జనసేన వీర మహిళ హ్యాండీక్రాప్ షాప్ ను ప్రారంభోత్సవం చేయడం జరిగింది.అనంతరం కొమరగిరి ఆనందనగర్ లో ఈ మధ్యనే అగ్నికి ఆవుతైన ఇంటిని జనసేన నాయకుల సహకారంతో మరియు జనసేన నాయకులు మర్రెడ్డి శ్రీనివాస్రావు కలిసికట్టుగా నిర్మించి ఇవ్వడం జరిగిందని దానిని ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం జనసేన పార్టీ ఇన్ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్రావు, ఈస్టర్ గోదావరి డెల్టా ఛైర్మన్ మురాలశెట్టి సునీల్, డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్,ఏలేరు ప్రాజెక్టు వైస్ ఛైర్మన్ ఊట నాని బాబు,మార్కెట్ యార్డ్ ఛైర్మన్ వక్కపల్లి దేవి సూర్యప్రకాష్, కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ చెల్లుబోయిన ప్రమీల నాగేశ్వరరావు,పెండెం దొరబాబు, ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ చల్లా లక్ష్మి,చెల్లుబోయిన సతీష్, ఎస్సీసెల్ కోఆర్డినేటర్ లాజర్ బాబు,తెలగంశెట్టి వెంకటేశ్వరరావు,పిల్లా శివశంకర్,బిసి నాయకులు నక్క బద్రి,బి.ఎన్ రాజు, జగ్గయ్య చెరువు జనసేన నాయకులు,వీర మహిళలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# అంగనవాడి నందు బ్రెస్ట్ ఫీడింగ్ సెలబ్రేషన్స్ కార్యక్రమం నిర్వహణ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గంకొత్తపేట గ్రామాల్లో సెక్టార్ సూపర్వైజర్ కె.ఎస్.అరుణశ్రీ ఆధ్వర్యంలో ఎడబ్ల్యుసి ఎల్డిసి బ్రెస్ట్ ఫీడింగ్ సెలబ్రేషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వరలక్ష్మి విచ్చేసారు.ఈ సందర్భంగా డాక్టర్ వరలక్ష్మి మాట్లాడుతూ తల్లి పాలను ఇవ్వడంలో ఎటువంటి మెలుకువలు పాటించాలి, ఎటువంటి ఆహారం తీసుకోవాలి, బిడ్డను పొత్తిళ్లలో ఎలా ఉంచాలి, అన్నది బిడ్డల తల్లులకు వివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు,ఆశ వర్కు, జి.ఎం.ఎస్.కే.చంటి బిడ్డల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసిన న్యాయవాది రామోజీ నాగ సత్యా వెంకట కామా చారి

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం, ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా నూతనంగా నియమితులైన గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన రామోజు నాగ వెంకట కామాచార్యులు జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి ఈ పదవి రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ నిబద్ధత, నిజాయితీతో పని చేసే అడ్వకేట్ కామాచార్యులు ను ప్రభుత్వం గుర్తించి ఆయనకు ఈ పదవి ఇచ్చిందని ఈ పదవికి వన్నె తెచ్చే విధంగా ఆయన పని చేస్తారని ఆయన ఆధీనంలో ఐదు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలు, నాలుగు కార్పొరేషన్ లు, 25 మున్సిపాలిటీలు, 1400 గ్రామపంచాయతీలు ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం రిటైర్డ్ పిఆర్ఓ తులా రాము పాల్గొన్నారు.

# న్యాయ కళాశాలను ఏర్పాటు చేయాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండల కేంద్రంలో శనివారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సోంది వీరయ్య మాట్లాడుతూ భద్రాచలం ఎటపాక కేంద్రంగా ఉభయ రాష్ట్రాల ఎస్సీ ఎస్టీ విద్యార్థుల కోసం న్యాయ కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా చింతూరు ఐ డి ఏ పి ఓ ఈ విషయంపై ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి న్యాయ కళాశాల కోసం కృషి చేయాలని ఈ సమావేశంలో కోరారు. ఈ సమావేశంలో మండల కార్యకర్తలు పాయం సుబ్బారావు, మొట్టమ్ ఐ పతిరావు, ముల్లిమోహన్, రాజు, సోడి వెంకట రమణమూర్తి, జోడే సందీప్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా స్వాజ్ పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల.

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి భర్త చనిపోయిన భార్యకి కూటమి ప్రభుత్వం స్వాజ్ పెన్షన్లు అందచేస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక గండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు అధ్యక్షతన ఎంపిడివో కర్రి చంద్రరావు పర్యవేక్షణలో జరిగిన స్వాజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని,అయినా ఇచ్చిన మాటకు కట్టుబడి పార్టీలకతీతంగా వృద్ధులకు, వితంతువులకు 4వేల రూపాయలు,వికలాంగులకు 6వేల రూపాయలు,తల సేమియా,కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 10 వేల రూపాయలు, సంపూర్ణ వికలాంగులకు 15వేల రూపాయలు పెన్షన్లు ప్రతి నెల ఒకటో తేదీనే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అధికారులు,ప్రజాప్రతినిధులు అందిస్తున్నారని అన్నారు. సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ అని జగన్మోహన్రెడ్డి అనుకోవడం ఆయన భ్రమ అన్నారు. అనంతరం 168 మందికి పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, పోతుల మోహనరావు, ఎస్వీఎస్ అప్పలరాజు,అడపా భరత్,అడబాల భాస్కర రావు, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, దాపర్తి సీతా రామయ్య, సొసైటీ చైర్మన్ లు కంటిపూడి సత్తిబాబు, పాలకుర్తి ఆదినారాయణ, కందుల కొండయ్య చౌదరి, దిడ్డి వెంకటరాజు, సర్పంచ్ లు అడబాల ఆంజనేయులు, శీలమంతుల వీరబాబు, జాస్తి వసంత్, బొల్లం రెడ్డి రామకృష్ణ, ఎంపీడీవో కర్రీ చంద్ర రావు, ఎమ్మార్వో శ్రీనివాస్, కార్యదర్శులు తరంగిణి, షేక్ షకీల,శారద, ఫణీంద్ర కుమార్, చంద్రశేఖర్,మధు కిరణ్,బాల వీరేంద్ర చౌదరి,రామనాథ్, బంగార్రాజు, సత్యనారాయణ, కూటమి నాయకులు,అధిక సంఖ్యలో మహిళలు, సచివాలయ సిబ్బంది,పాల్గొన్నారు.

# జిల్లాలో వివిధ సచివాలయ సిబ్బంది...పింఛను సొమ్ము,బొక్కేసారు...

**చోద్యం చూస్తున్న ప్రభుత్వం ఉన్నతాధికారులు.**
**లబోదిబోమంటున్న పించన్ దార్లు...**
**ముఖ్యంగా ప్రత్తిపాడు నియోజకవర్గం లో ఎక్కువ శాతం పెన్షన్లను బొక్కేసిన సచివాలయం ఉద్యోగులు...**

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ

సామాజిక భద్రత పింఛ సొమ్మును కాకినాడ జిల్లా లో కొందరు సచివాలయ ఉద్యోగులు బొక్కేసి సొంత అవసరాలకు వాడుకుంటున్నారు వడ్డీలకు తిప్పుతున్నాట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. జిల్లాలో ప్రతి నెల లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేయవలసి ఉంది కానీ సచివాలయ సిబ్బంది కొందరు ఆ సొమ్మును లబ్ధిదారులకు ఇవ్వకుండా తమ సొంత అవసరాలకు ఉపయోగించడమే కాకుండా ఆ సొమ్మును ఇతరులకు వడ్డీకి ఇస్తున్నట్లుగా తెలిసింది. జిల్లాలో కొన్ని సచివాలయాలు సంబంధించిన కొందరు సిబ్బంది పంపిణీ చేయకుండా . ఈ సొమ్మును బొకేస్తున్నారని ఆరోపణలు వెల్లి వెతుతున్నాయి. కొందరు లబ్ధిదారులు అందుబాటులో ఉండకపోవడంతో వారికి వచ్చిన పెన్షన్ల సొమ్ము తీసుకోవటం లేదని ఆ మిగిలిన నగదును సిబ్బంది వెనక్కి జమ చేయడం లేదు. ఇలా జిల్లాలోని 21 మండలాల పరిధిలో 2020 నుంచి రూ 3.50. కోట్ల సొమ్మును తిరిగి ఇవ్వలేదు.ఈ ఏడాది జనవరి నుంచి వీటిపై దృష్టి సారించిన ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. దశాలవారీగా సొమ్ములు రికవరీ చేశారు. గత నెల 28 నాటికి జిల్లాలోని 21 మండలాల పరిధిలో ఇంకా రూ.32.12.613. నగదు సిబ్బంది వద్దే నే ఉండిపోయాయి. వీటిని వెనక్కి చెల్లించేలా కలెక్టర్ చర్యలు చేపట్టారు. ప్రత్తిపాడు మండలంలో అత్యధికంగా రూ.12.55.750. ఏలేశ్వరం మండలాల్లో రూ.10.11.800. రావాల్సి ఉంది వీటిని వెంటనే జమ చేయాలని రెండు మండలాల ఎంపీడీవోలకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 40 మంది వద్ద ఈ మొత్తం ఉన్నట్టు అధికారులు తేల్చారు తేల్చారు. ఇలా పెన్షన్లను బుక్ చేసిన సిబ్బందిపై దర్యాప్తు నిర్వహించి వారిపై చట్ట పరమైన చర్యలు గైకొనాలని వారిపై వచ్చిన ఆరోపణలు నిజమైన తేలితే వారిపై శాఖ పరమైన చర్యలు చేపట్టాలని లబ్ధిదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కిర్లంపూడిలో ఎన్టీఆర్ భరోసా నూతన స్వాజ్ పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి కిర్లంపూడి,



ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి నిరాశ్రయులైన నిరుపేదలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం స్వాజ్ పెన్షన్లు అందచేస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.కాకినాడ జిల్లా కిర్లంపూడి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోట రవి అధ్యక్షతన ఎంపిడివో బి.హరికృష్ణ పర్యవేక్షణలో జరిగిన స్వాజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు ముఖ్య అతిధిగా పాల్గొని మండలంలో 191 మంది లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని,అయినా ఇచ్చిన మాటకు కట్టుబడి పార్టీలకతీతంగా వృద్ధులకు, వితంతువులకు 4వేల రూపాయలు, వికలాంగులకు 6వేల రూపాయలు,తల సేమియా,కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 10 వేల రూపాయలు, సంపూర్ణ వికలాంగులకు 15వేల రూపాయలు పెన్షన్లు ప్రతి నెల ఒకటో తేదీనే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అధికారులు,ప్రజాప్రతినిధులు అందిస్తున్నారని అన్నారు. సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ అని జగన్మోహన్రెడ్డి అనుకోవడం ఆయన భ్రమ అన్నారు.రాష్ట్రాన్ని సంక్షేమంతో పాటు అభివృద్ధి దిశగా నడిపిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ బాబు,కిర్లంపూడి,వీరవరం సొసైటీల చైర్మన్లు తోట గాంధీ,కుర్ల చినబాబు,సర్పంచులు గుడాల శ్రీలత రాంబాబు,వీరంరెడ్డి కాశీబాబు,జ్యోతుల రాంబాబు,మండల ఎంపిటిసి సమాఖ్య అధ్యక్షుడు అల్లు శివరామకృష్ణ,కూటమి నాయకులు తూము కుమార్, కాళ్ళ వెంకటేష్,ఆళ్ళ నానాజీ,ఆళ్ల శ్రీమన్నారాయణ,సూతి శ్రీను,ఉలిసి అయిరాజ్,గోకేడ రాజా,ఆళ్ళ బాబులు,బొదిరెడ్ల సుబ్బారావు,గండే కాశీ విశ్వనాధ్,ఇంటి చెల్లారావు, కంటా శ్రీనివాస్,నంది బాలకృష్ణ, మాదిరెడ్డి సూరిబాబు,గండే చల్లారావు,రాయుడు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ



**కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సన్మాన నిధి నుంచి 2 వేలు,**
**రాష్ట్ర ప్రభుత్వం 5 వేలు రైతు బ్యాంక్ ఖాతాలో జమా...**
**ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ**

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు మండల పరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసిన "అన్నదాత సుఖీభవ" కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం గురించి రైతులకు వివరించారు . కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రతి ఏటా రైతులకు ఆరు వేల రూపాయలు అందిస్తుందని, ఎన్నికల హామీలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పద్నాలుగు వేల రూపాయలు కలుపుకొని ఇరవై వేల రూపాయలు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అందిస్తామని తెలిపారు. తొలి విడతలో కేంద్ర ప్రభుత్వం అందించే రెండు వేల రూపాయలు తో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఐదు వేల రూపాయలు కలుపుకొని మొత్తం ఏడు వేల రూపాయలు రైతుల ఖాతాలో శనివారం జమ చేసిం దని అన్నారు. అన్నదాత సుఖీభవ చెక్కు నమూ నాను రైతులకు అందించిన అనంతరం రైతులతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ల చిత్ర పటాలకు ధాన్యంతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఎన్డీయే కూటమి శ్రేణులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 9న గంగవరం లో జరిగే ప్రపంచ ఆదివాసీల దినోత్సవాన్ని జయప్రదం చేయండి.

## ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు

ప్రజా భూమి జగ్గంపేట



ప్రపంచ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా ప్రజాసంఘాల(ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, అఖిలభారత కార్మిక సంఘాల సమాఖ్య (ఏ ఐ ఎఫ్ టి యు),ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (విజృంభణ), ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) ఆధ్వర్యంలోఈ నెల 9వ తేదిన గంగవరంలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శనివారం నాడు గోకవరం మండలం శివరాం పట్నం గ్రామంలో కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ. వేలాది సంవత్సరాలు ఆదివాసులు, జంతువులు పశు పక్షదులతో సహజీవనం చేస్తున్నారు. కానీ నేషనల్ పార్కులు, పులుల సంరక్షణ కేంద్రాలు, అభయార్ణ్యాలు ,వన్యప్రాణి కేంద్రాలు, నీటి ప్రాజెక్టులు, రవాణా మార్గాలు, ఖనిజాభివృద్ధి సంస్థలు, బొగ్గునిక్షేపాలు, రక్షణ అవసరాలు అంటూ అడవుల నుండి ఆదివాసుల గెంటివేత సర్వసాధారణమైందని, నూరేళ్లుగా సాగుచేస్తున్న కొందరు ఆదివాసులకు పట్టాలు లేకపోవడం, నూరు శాతం అడువులు ఉన్న గ్రామాలను, మండలాలను షెడ్యూల్డ్ ఏరియా పరిధిలోకి తేకపోవడంతో ఆదివాసేతర పెత్తందారుల అక్రమనలు పెరగడం, స్మగ్లర్ లను వదిలి ఎర్రచందనం పేరుతో సామాన్య ఆదివాసుల్ని వేధించడం సర్వసాధారణమైందని ఆయన అన్నారు. మైదానాల్లో చేపల వేటపై ఆధారపడి యానాదులు బతుకులు కూడా దుర్బలంగా ఉన్నాయని అన్నారు. బ్రిటిష్ వలస పాలకులు సహజ అడవులను సరుకుగా మార్చి మొట్టమొదటిసారిగా 1927లో అటవీ చట్టం చేసింది మొదలు అడవులన్నీ పెట్టుబడిదారుల సంపదగా మారాయని, దీనికి అనుగుణంగానే చట్టాలు చేస్తూ వస్తున్న పాలకులు ఆదివాసుల తిరుగుబాటులతోనే కొన్ని సంస్కరణ తెచ్చారని ఆయన తెలిపారు. నేటికీ ప్రజా తిరుగుబాటులను అణచి వేయడం నిరంతరము జరుగుతూనే ఉంది. అందుకే అణచివేతను వ్యతిరేకిస్తూ, ఆదివాసుల స్వయం పాలనను చాటుతూ ఆగస్టు 9 2025న ఎక్కడికక్కడే ర్యాలీలు, సభలు ,సమావేశం జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరగబోయే ర్యాలీలో, సభలో ఆదివాసి సంస్థలు, గిరిజన సంఘాలు, హక్కుల కార్యకర్తలు, ఆదివాసి ఉద్యమ శ్రేయోభిలాషులు, ప్రజాస్వామికవాదులు, ప్రజా సంఘాలు, విద్యార్థి ,ఉద్యోగ సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత కార్మిక సంఘాల సమైక్య (ఏ ఐ ఎఫ్ టి యు) జిల్లా కార్యదర్శి కుంచే అంజిబాబు, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(విజృంభణ )రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం స్త్రీ విముక్తి జిల్లా నాయకురాలు సంగీత ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటికి సంబంధించిన కొలతలు సాంకేతికతో తీసుకోవాలి
### మేజర్ పంచాయతీ సర్పంచ్ సుధాకర్



ప్రజాభూమి పోరుమామిల్ల :

పోరుమామిల్ల మేజర్ గ్రామ పంచాయతీ స్వామిత్వ కింద సెలెక్ట్ అయినందున గ్రామపంచాయతీకి సంబంధించిన గ్రామసభ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేయడమైనది. సదరు గ్రామసభలో సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ ఇంటికి సంబంధించిన కొలతలు అధునాతన సాంకేతికతతో తీసుకుని ఇంటికి యాజమాన్య హక్కు ప్రభుత్వం వారు ఇస్తారని తెలియజేశారు. అందరూ దీనికి సహకరించాలని సచివాలయ సిబ్బంది వారికి గ్రామ ప్రజలను కోరారు. సమావేశంలో గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో జోరుగా వైఎస్సార్సీపీ నాయకులు



ప్రజా భూమి ఒంటిమిట్ట:

జడ్పీటీసీ ఉపఎన్నికల సందర్భంగా ఒంటిమిట్ట మండలంలోని కొండమాసిపల్లి, చర్లోపల్లి, నడింపల్లి గ్రామాల్లో శనివారం ప్రచారం జోరుగా సాగింది. రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, జడ్పీటీసీ అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి స్థానిక గ్రామ సర్పంచులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అడిగారు. ఇందులో భాగంగా, గతంలో రెండు సార్లు జడ్పీటీసీగా, జడ్పీ వైస్ చైర్మన్‌గా ప్రజలకు సేవలు అందించిన అనుభవాన్ని గుర్తు చేస్తూ మరోసారి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజల అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పనులను చేపడతామని హామీ ఇచ్చారు ప్రచారంలో పాల్గొన్న నాయకులకు గ్రామంలోని మహిళలు కర్పూర హారతులు ఇస్తూ ప్రచారానికి బ్రహ్మరథం పట్టారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నేత ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు టెక్కలి శివారెడ్డి, కూండ్ల ఓబుల్ రెడ్డి, రవి రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, చేపూరి ఓబయ్య, సయ్యద్ జాకీర్ హుస్సేన్, శివనారాయణతో ఆయా గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ కోర్ కమిటీ మీటింగ్ లో పాల్గొన్న కడప జిల్లా వైస్ ప్రెసిడెంట్ డి వి శశికాంత్ రెడ్డి



ప్రజా భూమి తొండూరు

కడప నగరం లోని వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆఫీస్ నందు డిస్ట్రిక్ కోర్ కమిటీ మీటింగ్ లో పాల్గొన్నటు వంటి అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, కడప మున్సిపల్ మేయర్ సురేష్ బాబు,ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష,ఎమ్ ఎల్ సీ రామసుబ్బారెడ్డి,ఎమ్ ఎల్ సీ గోవింద్ రెడ్డి,మైదుకూరు మాజీ ఎమ్ ఎల్ ఎ రఘురామిరెడ్డి,ప్రొద్దుటూరు మాజీ ఎమ్ ఎల్ఎ రాచమల్లు శివప్రసాద్ రెడ్డి,కడప జిల్లా వైస్ ప్రెసిడెంట్ డి వి శశికాంత్ రెడ్డి గారు ,పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొని కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన పై చర్చించడం జరిగింది

## సమస్యల పట్ల స్పందించిన పోరుమామిల్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్



ప్రజాభూమి పోరుమామిల్ల :

పోరుమామిల్ల గ్రామ పంచాయతీ లోని తురకకోట వీధిలో మధ్యలో ఉన్న పైప్ లైన్ లీకేజీని పోరుమామిల్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఓబులేసు శనివారం పాల్గొన్నారు. స్వయంగా పర్యవేక్షించి మరమ్మత్తు చేయించారుమరియు వార్డు మెంబర్ ధర్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

## 5న జాబ్ మేళా

ప్రజా భూమి ముద్దనూరు

మండల కేంద్రంలోని తాడిపత్రి రహదారిలో ఉన్న గజ్జల రంగారెడ్డి మెమోరియల్ ఐటిఐ నందు ఈనెల 5వ తేదీ మంగళవారం (సిపి ప్లస్) జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సీసీ కెమెరాలు తయారీ కంపెనీ (డెక్సోనా)ప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కంపెనీలో పని చేయుటకు నిరుద్యోగులుగా ఉంటూ 10%ప్త్ర% నుండి డిగ్రీ డిప్లమా బిటెక్ వరకు చదివిన యువతి యువకులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామంటూ తెలిపారు. ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఈనెల ఐదవ తేదీ మంగళవారం వారి ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఐటీఐ కాలేజీలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు. అర్హత పొందిన వారికి ఉచిత భోజనము తో పాటు, ముద్దనూరు నుండి బస్సు సౌకర్యం అలాగే జీతం 12400 నుండి 18 వేల వరకు ఉంటుందని (డెక్సోనా) కిరణ్ సర్వీసెస్ ప్రతినిధి వినోద్ కుమార్ తెలిపారు.

## రామాలయంలో భాగవత ప్రవచనం



ప్రజాభూమి, పులివెందుల(తొండూరు)

పులివెందుల నియోజకవర్గంతొండూరు మండలంశ్రీ సీతారామఆలయం లో 6 వ రోజుభాగవత ప్రవచనం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భాగవత ప్రవచనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా విచ్చేసిన మీడియా ఇన్చార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి ని శ్రీ శ్రీ శ్రీ జానకిరామ శర్మ దుశాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శేషయ్య, స్థానిక కమిటీ సభ్యులు, గ్రామ భాగవత పండితులు, తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామి ఆలయంలో సప్త శనివారం వ్రతాలు

ప్రజాభూమి పులివెందుల(సింహాద్రిపురం)

సింహాద్రి పురం శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం లో శనివారం సప్త శని వారాల వ్రతాల పూజలు మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆలయ ప్రధాన అర్చకులు హరి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో పవన్ కుమార్ శర్మ లు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దేవస్థాన చైర్మన్ ను పరామర్శించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి



ప్రజాభూమి, పులివెందుల (వేముల)

వేముల మండలం నారేపల్లి గ్రామం శ్రీ మోపూరి భైరవేశ్వర స్వామి దేవస్థానంచైర్మన్ ఓబులరెడ్డి రమణారెడ్డి ఇటీవల శస్త్రచికిత్స చేయించుకొని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న రమణారెడ్డి స్వగృహానికి శనివారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డివెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాగా విశ్రాంతి తీసుకోవాలని ఆయనకు సూచించారు.

## ప్రయాణికుల ప్రాణాలు ముఖ్యం - మత్తు జోలికి వెళ్లొద్దు-ట్రాఫిక్ సీఐ హాజీవల్లీ

ప్రజాభూమి, పులివెందుల




ప్రయాణికుల ప్రాణాలు ముఖ్యం కావున మత్తు జోలికి వెళ్లొద్దు అని ఆటో డ్రైవర్ లకు పులివెందు ల ట్రాఫిక్ సీఐ హాజీవల్లి సూచించారు. శనివారం స్థానిక సిఎస్ఐ చర్చి మైదానంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణం లోని ఆటో డ్రైవర్ లకు నిర్వహించిన మాదక ద్రవ్యాల నివారణ పై అవగాహనా కార్యక్రమం లో ట్రాఫిక్ సీఐ హాజీవల్లి మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ చేతిలో కొంతమంది ప్రయాణికుల ప్రాణాలు ఉన్నా యని, అలాగే ఇంటి వద్ద నీకోసం నీ కుటుంబం ఎదురు చూస్తూ ఉంటుందనే విషయం ప్రతి డ్రైవర్ కి అనుక్షణం మదిలో మెదులుతూ ఉండాలని అప్పుడే మత్తు జోలికి వెళ్లకుండా ఉండేందుకు అవకాశం ఉంది అని, అలాగే కొన్ని సమయాల్లో మానసిక, శారీరక ఒత్తిడి అనిపించినప్పుడు మత్తు పానీయల మార్గం ఎంచుకోవద్దు అని, ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో కాలక్షేపం గా తగినంత విశ్రాంతి తీసుకోవాలి అని తద్వారా ఆరోగ్యంగా ఉండటం తో పాటు కుటుంబంలో ఒక ఆహ్లాదక రమైన వాతావరణం ఇచ్చిన వారు అవడం తో పాటు ప్రయాణికులను సురక్షితం గా వారి గమ్యాని కి చేర్చినవారవుతారన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు మాదక ద్రవ్యాలు మత్తు పానీయాలు నిలయాలు అలాగే అనారోగ్యం బారిన పడేందుకు మార్గాలు అని జీవితాంతం ఎంతో కష్టపడి సంపాదించిన సంపాదన కొద్ది కాలం లోనే కోల్పోవడం జరుగు తుంది అలాగే సమాజం లో గౌరవాన్ని కోల్పోతార న్నారు.అనంతరం ప్రజలకు తెలియజేసేందుకు మత్తు వలన జరిగే అనర్ధాలతో కూడిన పోస్టర్ లు ఆటో లకు అతికించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్ లు, సేవాసమితి సభ్యులు చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ది ధన దాహంతో పాటు పదవి వ్యామోహం

**జగన్,అవినాష్ తప్పులు ప్రజలందరికీ తెలుసు**

**ప్రజలు మారారు.. తెలుగుదేశం పార్టీని ఆదరిస్తారు ఆది నారాయణరెడ్డి, బీటెక్ రవి**



ప్రజాభూమి,పులివెందుల

వైయస్ జగన్మోహన్ రెడ్డికి ధన దాహంతో పాటు పదవి వ్యామోహం ఎక్కువ అని జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి,పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ ఐదు సంవత్సరాల పాలనలో పులివెందుల గ్రామ ప్రజలకు ఏమి చేశారో చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం, పెంచిన పింఛన్లు, నిత్యం విద్యుత్ సరఫరా తో పాటు రైతులు తోటల వద్దకు వెళ్లేందుకు రోడ్లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అదికాక అన్నదాత సుఖీభవ పథకం కింద నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు అలాగే ఈనెల 15న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. జగన్ పాలనలో ఏపీని ఐపి గా మార్చారని కూటమి ప్రభుత్వం ఏపీని వీఐపీ గా మారుస్తామన్నారు. జగన్కు పదవీ వ్యామోహంతో పాటు అవినాష్ చేసిన తప్పులు వెనుకేసరికి రావడంతోనే సరిపోయిందన్నారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో తమపై ఆరోపణలు చేశారని, సీబీఐ దర్యాప్తులో తమ పాత్ర లేదని తేలిపోయిందన్నారు. వైయస్ షర్మిలమ్మ,వైఎస్ సునీతమ్మ లు జగన్, అవినాష్ చేసిన తప్పులను చెబుతూనే ఉన్నారన్నారు. పోలీస్ రెవెన్యూ అధికారులు నిక్కచ్చిగా విధులు నిర్వహిస్తున్నారని వారన్నారు. ఒకరిని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేసేది తమకు తెలియదు అన్నారు. నిరుద్యోగులకు జాబ్ మేళాను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం పని చేసిందన్నారు. జెడ్పిటిసి ఎన్నికల లో కలసికట్టుగా పనిచేసే జెడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ ఇలాఖా లో వైకాపాకు ఎదురుదెబ్బ: టిడిపి తీర్థం పుచ్చుకున్న వైకాపా ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ

**మొన్న పుష్ప, నిన్న విశ్వ, రేపు మరి కొంతమంది టీడీపీలో చేరిక**



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల రాజకీయం వేడెక్కింది. పులివెందుల మండల జడ్పిటిసి ఉప ఎన్నికల నేపథ్యంలో వైకాపా పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి భారీగా వలసలు మొదలయ్యాయి. మొన్న కొత్తపల్లి చెందిన వైకాపా నాయకుడు పుష్పనాథరెడ్డి పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆధర్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న విషయం విధితమే. శనివారం పులివెందుల మండలం తుమ్మల పల్లె గ్రామానికి చెందిన ఎంపీటీసీ, పులివెందుల మండల వైస్ ఎంపీపీ విశ్వనాథరెడ్డి పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, జమ్మలమడుగు బిజెపి శాసనసభ్యుడు ఆదినారాయణ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరాడు. ఈ సందర్భంగా వారు విశ్వనాథరెడ్డి కి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైకాపా నుంచి టిడిపిలోకి భారీ చేరికలు మొదలయ్యాయి అన్నారు అంతేకాకుండా గత జగన్ ప్రభుత్వంలో పులివెందుల మండలంలోని గ్రామాలను పట్టించుకోకపోవడంతో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయని అభివృద్ధి పని ఒక్కటి కూడా జరగలేదన్నారు. 6 గ్రామాల ప్రజలతో చర్చించామని, గ్రామాలలో ప్రజలు వైఎస్ కుటుంబం పై పూర్తి వ్యతిరేకతతో ఉన్నారన్నారు. పులివెందుల రైతులను ఆదుకోవాలని గత ప్రభుత్వంలో వైయస్ జగన్ అనుకోని ఉంటే హంద్రీనీవా వద్ద నుండి గేటు వాలు ఏర్పాటు చేసి పైపులతో ఎరవల చెరువుకు నీరు అందించే వారన్నారు. రైతులను నిండా ముంచిన ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమని వారన్నారు. ఈ నెలలో జరగబోయే జెడ్పిటిసి ఎన్నికలలో పులివెందుల మండల జడ్పీటీని కైవసం చేసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కానుకగా అందజేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దూరు వెంకటరామిరెడ్డి, హజ్ కమిటీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, పుష్ప నాథ రెడ్డి, ఆక్కుల గారి విజయ్ కుమార్ రెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన గండి క్షేత్రం



ప్రజాభూమి, చక్రాయపేట

గండి గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు భక్తులతో కిక్కిరిసిపోయింది. రెండవ శ్రావణ మాస శనివారం సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ సహాయ కమిషనర్ వెంకట సుబ్బయ్య దగ్గరుండి కూలెన్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా రమేష్ స్వామి లు శ్రీ వీరాంజనేయ స్వామి వారికి అభిషేకాలు చేసి తోమాలతో అలంకరించారు. అంజన్న దర్శనం కోసం చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు కాలినడకన గండి క్షేత్రానికి తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు, అటు దాతలు దారి పొడవున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## హజ్ హౌస్ పెండింగ్ పనులు పూర్తి చేయాలి :ముఖ్యమంత్రిని కోరిన హజ్ కమిటీ డైరెక్టర్

ప్రజాభూమి, పులివెందుల




కడప జిల్లా జమ్మలమడుగు పర్యటనకు శుక్రవారం విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుగు ప్రయాణం లో కడప ఎయిర్పోర్ట్ లో కడప టీడీపీ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ బిటెక్.రవి తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా కలిశారు.ఈ సందర్బంగా ముఖ్యమంత్రితో రాయలసీమ ముస్లిం మైనార్టీ లకు ఉపయోగ పడే కడప హజ్ హౌస్ పెండింగ్ పనులను పూర్తి చేయించాలని మహబూబ్ భాషా ముఖ్యమంత్రి ని అభ్యర్తించారు. అందుకు చంద్రబాబు సానుకూలం గా స్పందిస్తూ కడప హజ్ హౌస్ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మహబూబ్ బాషామాట్లాడుతు గడిచిన, గడుస్తు న్న 2025 సంవత్సరం వరకు హజ్ యాత్ర కు వెళ్లే యత్రికులు ఇతర రాష్ట్ర ల ఎయిర్పోర్ట్ నుండి వెళ్లే వారిని ఆయనకు తెలిపారు.2026 నుండి హజ్ యాత్ర కు వెళ్ళుటకు మన ఆంధ్రప్రదేశ్ విజయవా డ ఎయిర్పోర్ట్ నుండి వెళ్ళుటకు అవకాశం కల్పించి న ముఖ్యమంత్రి చంద్రబాబు కు, ఉప ముఖ్యమం త్రి పవన్ కళ్యాణ్ కు విమాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడు కి, మైనార్టీ మినిష్టర్ ఫారుక్ కి, ప్రభుత్వ మైనార్టీ సలహాదారులు షరీఫ్ కి, హజ్ కమిటీ ఛైర్మెన్ హస్సన్ భాషా కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే హజ్ యాత్ర కొరకు దరఖాస్తుల గడువు 7-8-2025 వరకు పొడగింపడం , హజ్ యాత్ర ను విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి వెళ్లే వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లక్ష రూపాయిలు ఆర్థిక సహాయాన్ని అందిచడం పట్ల మైనార్టీ సోదరులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మహబూబ్ భాషా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు తెలిపా రు.అందుకు ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 2025 లో హజ్ యాత్రకు వెళ్లిన హాజీల పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని వారి సౌకర్యా ల ఏర్పాట్లను చూసుకొని హజ్ యాత్రను దిగ్విజ యంగా పూర్తి చేసినటువంటి హజ్ కమిటీ ఛైర్మెన్, హజ్ కమిటీ మెంబర్లు , హజ్ కమిటీ సభ్యుల పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## అంజనీపుత్ర నమో నమః

**భక్తులతో కిటకిటలాడిన ఆంజనేయస్వామి ఆలయాలు**

**ఆలయాలలో భక్తులకు అన్నదానం**



ప్రజాభూమి, పులివెందుల



శ్రావణమాస 2 వ శనివారం పురస్కరించుకొని పట్టణంలోని తూర్పు ఆంజనేయ స్వామి దేవాలయం,శ్రీశ్రీశ్రీ పడమటి ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం , కోతి సమాధి, నూతన ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ఆంజనేయస్వామి దేవాలయా లు శనివారం భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ అర్చకులు వడమాల, సింధూర అర్చన, పూల మాలలతో స్వామివారిని అలంకరించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అంజనీపు త్ర, శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం, వాయుపుత్ర నమో నమః అంటూ భక్తులు స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించి తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. కొత్త ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీ చైతన్య కళాశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ వెంకట సుబ్బారెడ్డి, రామ సుబ్బారెడ్డి లు భక్తులకు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. పులివెందుల పులివెందుల చుట్టూ పక్కల గ్రామాల నుంచి భక్తులు కాలినడక న గండి క్షేత్రానికి చేరుకొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు

## జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 149వ జయంతి

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి (గుత్తి):



గుత్తి పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో శనివారం ఉదయం జాతీయ రూపకర్త పింగళి వెంకయ్య 149వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పింగళి వెంకయ్య చిత్ర పటానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గుత్తి శాఖ అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయి బాబు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1907లోనే ప్యారిస్ నగరంలో మేడం కామ జాతీయ పతాకం రూపొందించి ఎగురవేశారు.1917లో హెూమ్ రూల్ ఉద్యమం లో ఈ పతాకం రెప రెప లాడింది.జాతీయోద్యమంలో కాకుండా ,విద్య,శాస్త్రీయ రంగాలలోను దేశానికి సేవలందించిన పింగళి వారి బహుముఖ సేవలను ,దేశభక్తి ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి రామ్మోహన్, షేక్షావలి,నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, నారాయణ శెట్టి,లక్ష్మి నారాయణ రెడ్డి, శామ్యూల్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ నిర్వహణ భేష్

ప్రజాభూమి,గుంతకల్లు ప్రతినిధి:



గుంతకల్లు పట్టణ శివారులోని దోనిముక్కల రోడ్డులో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నిర్వహణ భేషుగ్గా ఉందని విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ గుంతకల్లు రెవెన్యూ డివిజనల్ మెంబర్ ఎస్.హరి ప్రసాద్ యాదవ్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకుశనివారం ఉదయం ఆయన పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ద్వారా సమగ్ర శిక్ష పథకం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేజీబీవీ ల పనితీరు బాగుందని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు, బడి మానేసిన పిల్లలకు, బాలికల సర్వతో ముఖాభివృద్ధి సాధించడానికి దోహదపడుతుందని అన్నారు. చదువుతోపాటు చిత్రలేఖనం, శాస్త్రీయ పరిజ్ఞానం, సాంఘిక నడివడిక, సమిష్టి నిర్ణయాలు, ఆటపాటలతో శారీరక దృఢత్వాన్ని, సామాజిక స్పృహను కలిగి ఉండడం అలవడుతుందని పేర్కొన్నారు.మెనూ ద్వారా ఇస్తున్న ఆహారంలో అనేక పోషక విలువలు ఉన్నాయని విద్యార్థులు లక్ష్యంతో వారు గమ్య స్థానాలు చేరడమే తరువాయి అని పేర్కొన్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజి కార్యకర్త నీలకంఠ, స్కూల్ ప్రిన్సిపల్ మెహముదా బేగం, జాగ్నుబాను,పద్మావతి, సత్యవతి, జయలక్ష్మి,రూప పాల్గొన్నారు.

## జగన్ ను అడ్డుకొంటే ప్రజాకోర్టులో శిక్ష తప్పదు

### కూటమి సర్కార్ కు జంకే వెంకట రెడ్డి హెచ్చరిక,

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం నెల్లూరు జిల్లాలో వైయస్ జగన్ పర్యటనకు ప్రజలు స్వచ్ఛందంగా వస్తే వారిని అడ్డుకొనేందుకు కూటమి సర్కార్ చేసిన కుట్రలు అప్రజాస్వామికమని వైసీపీ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకు మార్కాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి గారు విమర్శించారు. ఇది పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లోకి వెళ్లే స్వేచ్ఛ ప్రతి నేతకు ఉందని, తమ అభిమాన నేత పర్యటనకు వెళ్లే పూర్తి అధికారం ప్రజలకు ఉందని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రజాస్వామిక హక్కులను కాలరాసి కూటమి సర్కార్ జగన్ ను అడ్డుకొనే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. జగన్ ను కూటమి సర్కార్ ఎంత అడ్డుకొంటే ప్రజల్లో ఈ ప్రభుత్వంపై అంత కోపం పెరుగుతుందని ఆయన హెచ్చరించారు. దీని ఫలితం ఎన్నికల్లో కూటమి సర్కార్ కు ఎదురవుతుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా ఈ రకమైన చర్యలు కూటమి సర్కార్ మానుకోవాలని హితవు పలికారు. కూటమి సర్కార్ తీరులో మార్పు రాకపోతే ప్రజలే ఈ ప్రభుత్వాన్ని మార్చడం తథ్యమని ఆయన పేర్కొన్నారు. వైయస్. జగన్ తన ఐదేళ్ల పాలన కాలంలో ప్రజలకు ఏం చేశారని కూటమి సర్కార్ పెద్దలు ప్రశ్నిస్తున్నారని, జగన్ ఏం చేశారో జనంలోకి అడిగే దమ్ము ఈ ప్రభుత్వంలోని పెద్దలకు ఉందా అని ఆయన సవాల్ విసిరారు. జగన్ పాలనలో మూడేళ్లు కరోనాలో ఉండిఆర్థికవ్యవస్థఅతలాకుతలంగా మారినా పేదల సంక్షేమాన్ని మాత్రం వైసీపీ ప్రభుత్వం విస్మరించలేదని ఆయన గుర్తుచేశారు. ఇది ప్రజలతోపాటు కూటమి ప్రభుత్వంలోని పెద్దలకు తెలుసు అని ఆయన పేర్కొన్నారు. ఇది గ్రహించే జగన్ జనంలోకి వెళ్తే వచ్చే ఎన్నికల్లో వైసీపీగెలుస్తుందన్న భయంతో ఆయన పర్యటనను అడుగడుగున అడ్డుకొంటున్నారని ఆయన విమర్శించారు.

## అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ మొదటి విడత కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ 2025–2026 మొదటి విడత కార్యక్రమాన్ని మార్కాపురంఓ మండలం భూపతి పల్లి,నికరంపల్లి గ్రామాలలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి హాజరవడం జరిగినది.ఆయన మాట్లాడుతూ మార్కాపురం సబ్ డివిజన్ లోని 5 మండలాల్లో 33,926 మంది లబ్ధిదారులు ఉన్నారని, వారి ఖాతాలలో ఈరోజు 23,74,82,000 రూపాయలు జమకానున్నట్లుగా తెలియజేశారు. ఇందులో కేవలం భూపతి పల్లి గ్రామంలో 1143 మంది లబ్ధిదారులు ఉన్నారని వారి ఖాతాలలో 8,11,000 రూపాయలు జమ కానున్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కందుల రామిరెడ్డి సబ్ కలెక్టర్ వెంకట శ్రీ నాగ్ మార్కాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్ మండల వ్యవసాయాధికారిణి కే. బుజ్జి బాయ్ నాయకులు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

### -పరికరాల పంపిణీకి గుర్తింపు శిబిరం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న భవిత కేంద్రంలో దివ్యాంగులకు అవసరమైన పరికరాల పంపిణీ కోసం విభిన్న ప్రతిభావంతుల గుర్తింపు శిబిరాన్ని చైర్మన్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగులకు అవసరమైన వీల్ చైర్లు తదితర పరికరాలను అందజేయడం కోసం ఈ శిబిరం నిర్వహించడం జరుగుతోందని తెలిపారు.హిందూపురం పట్టణంతోపాటు చిలమత్తూరు, లేపాక్షి, పరిగి మండలాలలో ఉన్న దివ్యాంగ చిన్నారులకు అఖిల భారతీయ సమాగం 5వ వార్షికోత్సవం సందర్భంగా ఆరోగ్య గుర్తింపు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిబిరంలో గుర్తింపు పొందిన దివ్యాంగులకు జనవరి మాసంలో వైకల్యానికి తగు రీతిలో అవసరమైన హియరింగ్ హెడ్స్, వీల్ చైర్లు, వాకింగ్ స్టిక్స్, వినికిడి యంత్రాలు, దృష్టి లోపం, ఆర్థో తదితర పరికరాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈడి ఆనంద్ బాబు, ఎంఈఓ లు గంగప్ప, ప్రసన్న లక్ష్మీ, ఎంజిఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు రంగ నాయకులు, దుర్గాబాయ్ దేశ్ ముఖ్ హెచ్.ఎం. సూర్యనారాయణ, ఉపాధ్యాయులు ఐఈఆర్పీలు లలిత, నందిని ఇతర మండలాల ఐఆర్పీలు, అలింకో డాక్టర్లు ఫిజియోథెరపిస్టులు, పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## బెంగళూరు తరహాలో వెంచర్ ఏర్పాటు..-ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

### -లేక్ బ్రీజ్ లేఔట్ అధినేత గోవిందరాజులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



బెంగళూరు మహానగరంలో వేస్తున్న వెంచర్ తరహాలో హిందూపురంలో వెంచర్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించామని లేక్ బ్రీజ్ లే అవుట్ అధినేత గోవిందరాజులు పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని పులుమతి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లేక్ బ్రీజ్ లేఔట్ ను ఆదివారం ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం లేఅవుట్ అధినేత వెంచర్ లో తన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వెంచర్ కు సంబంధించి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా గోవిందరాజులు ఆయన సతీమణి సరళ రాజు మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలో పులమతి రోడ్డులో అన్ని సౌకర్యాలతో సుమారు 25 ఎకరాలలో అహూడా అనుమతులతో వెంచర్ ఏర్పాటు చేశామన్నారు. తమకు 30 సంవత్సరాల నుంచి వెంచర్ల ఏర్పాటులో అనుభవం ఉందని, బెంగళూరు పరిసర ప్రాంతాలలో ఎన్నో వెంచర్లను వేసి ప్రజలకు అనుకూలంగా ప్లాట్లను విక్రయించామన్నారు. బెంగళూరు తరహాలోని హిందూపురంలో వెంచర్ ఏర్పాటు చేశామన్నారు. చిన్న చిన్న ఉద్యోగులు, మధ్య తరగతి వారు వారి సొంతింటి కల నెరవేర్చుకోవడం కోసం వారికి తగిన విధంగా ధరలను ఏర్పాటు చేశామన్నారు. అప్పటికి వారికి ఆర్థిక ఇబ్బందులు ఎదురైతే బ్యాంకు రుణాలు సైతం అందించే విధంగా చర్యలను తీసుకున్నామన్నారు. లేవట్ కొనుగోలు చేసిన వ్యక్తులు కోరిన బ్యాంకులో రుణాన్ని అందించి సులభతరహాలో ఆ బ్యాంకుకు నెల నెల చెల్లించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని హిందూపురం పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 97414 90639, 89519 19309, 97315 63119 నెంబర్లకు సంప్రదించి వారి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చన్నారు. ఆదివారం వెంచర్ ప్రారంభోత్సవానికి అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తల్లులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారు.సిడిపిఓ వరలక్ష్మి.

ప్రజా భూమి, లేపాక్షి:



తల్లులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని సిడిపిఓ వరలక్ష్మి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మానేపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ నిర్మలమ్మ, సిడిపిఓ వరలక్ష్మి, అంగన్వాడి సూపర్వైజర్ జయమును హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో చిన్నారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గర్భవతులు, బాలింతలు, చిన్నారుల కోసం పలు పథకాలను అమలు చేయడం జరుగు తోందన్నారు. ఆ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. గర్భవతులకు అవసరమైన వైద్య పరీక్షలను అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేయించుకోవాలని సూచించారు. భావి భారత పౌరులైన చిన్నారులను ఆరోగ్యవంతులుగా సమాజానికి అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రుల దేనని సూచించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని చోళ సముద్రం అంగన్వాడీ కార్యకర్త శ్యామలమ్మ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గర్భవతులు, చిన్నారులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె గర్భవతులు బాలింతలకు పలు సూచనలు,సలహాలను అందజేశారు. చిన్నారులను క్రమం తప్పక అంగన్వాడీ కేంద్రాలకు తీసుకురావాలని తల్లులకు సూచించారు. ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ అంగన్వాడి కేంద్రంలో ప్రారంభమవుతుంది అవుతుందన్నారు. అదేవిధంగా లేపాక్షి తదితర గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి.

## అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

**-చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 26,062 మంది రైతులకు 17.84,57,000కోట్ల రూపాయల లబ్ది..**

**-పార్టీలకు అతీతంగా... అర్హులైన ప్రతి ఒక్కరికి అన్నదాత సుఖీభవ పథకం అమలు..**

ప్రజా భూమి,చంద్రగిరి:



నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి మండల తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో కూటమి ప్రభుత్వం హామీలలోభాగంగా శనివారం అన్నదాత సుఖీభవ పథకాన్నిచంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ప్రారంభించారు.ఈసందర్భముగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని తెలిపారు. అందులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు రెండవ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు ఇద్దరూ కలిసి అన్నదాత సుఖీభవ పథకాన్ని దర్శిలో ప్రారంభించారు.

రైతులకు చెప్పిన విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అన్నదాతలను ఆదుకునే విధంగా అన్నదాత సుఖీభవ పథకంలో ఒక్కో రైతుకు సంవత్సరానికి మూడు విడతలగా 20 వేల రూపాయల నగదును రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ముక్యంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతులను ఆదుకొనే విధంగా చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే పులివర్తి నాని విజ్ఞప్తి కి వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశారు.తక్షణమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందిస్తూ వ్యవసాయ శాఖ మంత్రిని దామలచెరువుకు పంపి ఒక ప్రనాలికను సిద్ధం చేసి కలెక్టర్లకు దిశా నిర్దేశం చేసి రైతుల నుండి మామిడి కొనుగోలు చేసి ప్రతి రైతుకు గుజ్జు పరిశ్రమ, మండీ వ్యాపారులనుండి రైతులకు కిలో 8 రూపాయలు లెక్కనకొనుగోలు చేసిన తర్వాత రైతుల ఖాతాలో కిలోకి 4రూపాయల చప్పున నగదును రాష్ట్ర ప్రభుత్వం జమచేయడం జరిగిందనితెలియజేసారు. ఉదాహరణకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి. ఇప్పటికే రైతులు కోసం సబ్సిడీ ద్వారా పని ముట్లు, యూరియా, ట్రాక్టర్లు, వేరుశనగ విత్తనాలు,ఇతర పంటలు పండించే రైతుల రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందనీ తెలియజేశారు. ముక్యంగా అన్నదాత సుఖీభవ పథకంలో చంద్రగిరి నియోజకవర్గంలో 26,062 మంది రైతులకు సుమారు 17.84,57, 000/– కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది అని ఎమ్మెల్యే తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా మండలాల వారిగా లబ్ధి పొందిన రైతుల వివరాలు చంద్రగిరి మండలంలో 4,504 మంది రైతులకు 2.94 కోట్లు రూపాయలు మంజూరు.చిన్నగొట్టిగల్లు మండలంలో 4,359 మంది రైతులకు 3.07 కోట్లు రూపాయలు మంజూరు.తిరుపతి రూరల్ మండలంలో 2,919 మంది రైతులకు 1.94 కోట్లు రూపాయలు మంజూరు.పాకాల మండలంలో 5,029 మంది రైతులకు 3.52 కోట్లు మంజూరు.యర్రావారిపాలెం మండలంలో 4,944 మంది రైతులకు 3.43 కోట్లు రూపాయలు మంజూరు. రామచంద్రాపురం మండలంలో 4,307 మంది రైతులకు 2.95 కోట్లు రూపాయలను కూటమి ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందనీ తెలియజేశారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని వారి కష్టాలకి వెన్నుదన్నుగా నిలుస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోమండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, ఎస్. గౌస్ బాషా, ఏ జీ బాల, ప్రవీణ్ రాయల్, వి. రమేష్ రెడ్డి,సక్కూరి ధనుంజయ రెడ్డి, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, తులసి రెడ్డి,తపసి మురళి రెడ్డి,డిష్ గోపి, కాపు వీధి సునీల్, మంగాపురం భాస్కర్, రాజు రాయల్, మునిరత్నం రాయల్, గ్యాస్ నాగరాజ, టైలర్ శంకర్, హరి, హుస్సేన్, గిరి, బుజ్జి, హరి,,కొంగర రాధ, సునీత, వడ్లపూడి రాధ,భూలక్ష్మి, కొంగర సునీల్ బాబు, తులసి రాయల్, వి. శంకర్, వినోద్ రెడ్డి,రామారావు,మనోహర్, జిలాని పాల్గొన్నారు.

## గుత్తిలో 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ'

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి (గుత్తి):



గుంతకల్లు నియోజకవర్గం, గుత్తిలో శనివారం మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో బాబు – షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూఎన్నికల సమయంలో చంద్రబాబు సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చారు. ఏడాది గడిచినా హామీలను అమలు చేయలేదు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది కాలంలో ఒక్క హామీని అమలు చేయలేదు. సంవత్సర కాలంలో ఈ ప్రభుత్వం ప్రజలకు రూ.81 వేల కోట్లు బాకీ పడిందన్నారు. ప్రజల పక్షాన వైసీపీ పోరాటం చేయడం వల్ల తల్లికి వందనం పథకాన్ని అరకొరగా అందించారు. ఇంకా లక్షలాది మందికి పథకం అందలేదు. 2024%–%25 సంవత్సరంలో తల్లికి వందనంను చంద్రబాబు ఎగ్గొట్టారు.రైతుకు ఆర్థిక సాయం అందించాలని కోరితే 'మోదీ ఇస్తేనే' నేను ఇస్తానని చంద్రబాబు అంటున్నాడు. నిరుద్యోగులకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి అందలేదు. 18 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని ఇవ్వలేదు.

గామ స్థాయిలోని ప్రతి నాయకుడు, కార్యకర్త, ప్రజాప్రతినిధులు 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమంలో పాల్గొనాలి. క్యూ ఆర్ కోడ్‌తో ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలి. అని సూచించారు.గతంలో వైఎస్ జగన్ నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందించారు. ప్రతి పైసా ప్రజలకు పారదర్శకంగా చేరింది. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రకృతి సహకరించడం లేదు. వర్షాలు కురవడం లేదు.కూటమి ప్రభుత్వం రైతులతో చెలగాటం ఆడుతోంది. గత ఏడాదికి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ ఇవ్వలేదు.

పంటల బీమా ప్రీమియం 60 శాత మంది రైతులు కట్టలేదు. జగన్ హయాంలో ప్రభుత్వమే ఉచిత బీమా అందించింది.ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైఎస్ హయాంలో 18 లక్షల ఎకరాల్లో పంటలు సాగు అయ్యేవి. ఆ తర్వాత క్రమంగా 13 లక్షల ఎకరాలకు తగ్గింది. కానీ ఇప్పుడు 48 వేల ఎకరాల్లో మాత్రమే విత్తనం వేశారు. పరిస్థితి దారుణంగా ఉన్నా మంత్రులు, ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదు.ప్రజాప్రతినిధులు ఇసుక, మట్టి, మద్యం అమ్ముకుందాం అనే రీతిలో ఉన్నారు. గత ఎన్నికల్లో 10 కోట్లు పెట్టాను? రూ.20 కోట్లు పెట్టాను అంటూ విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారు.ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో ప్రత్యేక రాజ్యాంగాన్ని నడుపుతున్నారు. అధికారులను చెప్పుచేతుల్లో పెట్టుకుంటున్నారు. ప్రశ్నిస్తే రైలు పట్టాలపై పడుకోబెడతానని బెదిరిస్తున్న పరిస్థితి ఇక్కడుంది. ప్రజల కోసం ఎంతవరకైనా పోరాడదాం. మనలో అభిప్రాయ భేదాలు ఉంటే పక్కన పెట్టండి. గత ఎన్నికల్లో మన ఓడిపోయామంటే అందులో మన తప్పులూ ఉన్నాయి. మళ్లీ అలాంటివి పునరావృతం కాకూడదు. ఐకమత్యంతో వెళ్దాం. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వాన్ని నెలకొల్పుదాం. ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి. ఇక ఆరు నెలలు మాత్రమే ఉంది. అందుకే వైసీపీ నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయాలని టీడీపీ కుట్ర చేస్తోంది. వాటిని గట్టిగా ఎదుర్కొందాం. ఇప్పటికే జగన్ చుట్టూ ఉన్న అధికారులు, నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారు. మాజీ మంత్రులను అరెస్ట్ చేస్తున్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నియంత పాలన సాగిస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో మనమంతా ఎదుర్కొందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్మన్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు సి.బి. నైరుతి రెడ్డి, గుత్తి ఎంపీపీ విశాలాక్షి, జడ్పిటిసి సభ్యుడు ప్రవీణ్ యాదవ్,వైసిపి గుత్తి పట్టణ, మండల కన్వీనర్లు మధుసూదన్ రెడ్డి, గంగరాజు, ఇతర వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI NO:APTEL/25/A1219 Phone No. Cell : 9502116677